**విలేకరులు కావలెను**

**పెన్ సత్తా తెలుగు దినపత్రిక**

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

**ఫోన్ నెం : 9885315759**



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 3 | సంచిక : 252 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | ఆదివారం 1 ఫిబ్రవరి 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool




# అంబటి రాంబాబు అరెస్ట్



- సీఎం చంద్రబాబుపై వ్యాఖ్యల కేసులో మాజీ మంత్రి అంబటి అరెస్ట్
- టీడీపీ నేత బాజీ చౌదరి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు
- అంబటి ఇంటి వద్ద 6 గంటలకు పైగా టీడీపీ శ్రేణుల నిరసన, ఆందోళన
- తీవ్ర ఉద్రిక్తతల మధ్య అంబటిని వజ్రవాహనంలో తరలించిన పోలీసులు
- అంబటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన టీడీపీ మంత్రులు, నేతలు
- అంబటి రాంబాబు నివాసాన్ని ముట్టడించిన టీడీపీ శ్రేణులు
- అంబటి ఇంటిపై రాళ్లు, కోడిగుడ్ల దాడి.. కారు ధ్వంసం

ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబును పోలీసులు అరెస్ట్ చేశారు. గుంటూరులోని నవభారత్ నగర్ లోని నివాసం నుంచి ఆయనను తీవ్ర ఉద్రిక్తత మధ్య పోలీసు వాహనంలోకి ఎక్కించి తరలించారు. వివరాల్లోకి వెళితే, గుంటూరులో తిరుమల లడ్డూల్లో నెయ్యి కల్తీ జరిగిందంటూ టీడీపీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల వివాదంపై స్పందిస్తూ అంబటి రాంబాబు ముఖ్యమంత్రిని ఉద్దేశించి తీవ్రమైన, అసభ్యకర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన టీడీపీ నేతలు, కార్యకర్తలు గుంటూరులోని అంబటి నివాసం వద్దకు భారీగా చేరుకుని ఆందోళన చేపట్టారు. దాదాపు 6 గంటలకు పైగా నిరసన కొనసాగింది. ఈ క్రమంలో ఆయన ఇంటిపై రాళ్లు రువ్వడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బాజీ చౌదరి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నల్లపాడు పోలీసులు అంబటిపై కేసు నమోదు చేశారు. తీవ్ర ఉద్రిక్తతల నడుమ, పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేసి ప్రత్యేక వజ్రవాహనంలో అక్కడి నుంచి తరలించారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు కూడా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అంబటి వ్యాఖ్యలను మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, నిమ్మల రామానాయుడు, హోం మంత్రి అనిత, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తీవ్రంగా ఖండించారు. అంబటి వ్యాఖ్యలు 'దుర్మార్గం', 'నీచం' అని అభివర్ణిస్తూ, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## అంబటి రాంబాబుకు జగన్ ఫోన్... పార్టీ మొత్తం అండగా ఉంటుందని భరోసా

- అంబటిని ఫోన్‌లో పరామర్శించిన జగన్
- రాష్ట్రంలో జంగిల్ రాజ్ నడుస్తోందని తీవ్ర విమర్శ
- చంద్రబాబు ఆటవిక రాజ్యాన్ని నడుపుతున్నారని ఆరోపణ
- పోలీసుల తీరుపై మండిపడ్డ మాజీ సీఎం



మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత అంబటి రాంబాబుకు ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఫోన్ చేశారు. తనపై టీడీపీ గూండాలు హత్యాయత్నానికి పాల్పడ్డారని అంబటి ఆరోపిస్తున్న నేపథ్యంలో

- మిగతా 2లో

## ఐదేళ్ల పాటు కొందరు రాష్ట్రాన్ని పట్టి పీడించారు చంద్రబాబు

### జగన్ హయాంలో నల్ల చట్టం తెచ్చారు సీఎం






చిత్తూరు, జనవరి 31: కుప్పం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం శాంతిపురం మండలం తుమ్మిసి వద్ద జరిగిన ప్రజా వేదిక పై ప్రసంగించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్ల పాటు కొందరు

- మిగతా 2లో

## ఇ-సైకిళ్లను కుప్పంలో పంపిణీ చేసిన చంద్రబాబు

### 5,555 ఇ-సైకిళ్లను పంపిణీ చేసి గిన్నిస్ రికార్డు.

### ఇ-సైకిళ్ల పై రూ.10 వేల రాయితీ..!





చిత్తూరు, జనవరి 31: పర్యావరణ హితం కోసం ఇ-సైకిళ్లను భారీ రాయితీతో అందిస్తోంది ఏపీ ప్రభుత్వం. ఈ మేరకు కుప్పం నియోజకవర్గంలో రూ. 10 వేల రాయితీతో 5,555 ఇ-సైకిళ్లు పంపిణీ చేశారు సీఎం చంద్రబాబు. ఈ సైకిళ్లు

- మిగతా 2లో

## వృద్ధి మంత్రం.. పొదుపు సూత్రం.. నేడు కేంద్ర బడ్జెట్

- నేడు కేంద్ర బడ్జెట్ 2026-27ను ప్రవేశపెట్టనున్న నిర్మలా సీతారామన్
- రక్షణ, మౌలిక సదుపాయాలు, మూలధన వ్యయంపై దృష్టి సారించే అవకాశం
- వృద్ధికి ఊతమిస్తూనే ఆర్థిక క్రమశిక్షణ పాటించడంపై ప్రభుత్వం దృష్టి
- ప్రధాని మోదీ ప్రభుత్వంలో ఇది 15వ బడ్జెట్.. నిర్మలా సీతారామన్‌కు 9వది




కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ (ఫిబ్రవరి 1న) పార్లమెంటులో 2026-27 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈసారి బడ్జెట్‌లో వృద్ధి వేగాన్ని కొనసాగిస్తూనే, సంక్షేమ పథకాలకు, ఆర్థిక క్రమశిక్షణకు మధ్య ప్రభుత్వం సమతుల్యత పాటించనుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా రక్షణ, మౌలిక సదుపాయాలు, మూలధన వ్యయం, విద్యుత్, అందుబాటు ధరల్లో గృహ నిర్మాణం వంటి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వవచ్చని భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో దేశీయ వృద్ధి లక్ష్యాలకు, ద్రవ్యలోటు నియంత్రణకు మధ్య బడ్జెట్ ఒక చక్కటి సమన్వయాన్ని

- మిగతా 2లో



## పాకిస్థాన్‌లో అంతర్యుద్ధం

### 12 నగరాల పై ఏకకాలంలో బాంబుల వర్షం!

పాకిస్తాన్: పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ ఇప్పటికే కుదేలవ్వగా, ఇప్పుడు బెలూచిస్థాన్ ప్రావిన్స్‌లో చెలరేగిన హింస ఆ దేశాన్ని మరింత కలవరపెడుతోంది. శనివారం(జనవరి 31) తెల్లవారుజామున బలోచ్ లిబరేషన్ ఆర్మీ(బీఎల్ఏ) 'ఆపరేషన్

- మిగతా 2లో

## రష్యన్ అమ్మాయిలతో సంబంధం..

### బిల్‌గేట్స్‌కు భయంకరమైన వ్యాధి!



ప్రపంచ అపర కుబేరుడు, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ చుట్టూ మరోసారి వివాదం

- మిగతా 2లో

## చంద్రబాబు కుటుంబం ప్రభుత్వ భూములను లాగేసుకుంది

- అధికార దుర్వినియోగంతో ఎంపీ భరత్‌కు రుషికొండ భూములు కట్టబెట్టారన్న జగన్
- జీవీఎంసీలో వైసీపీ కార్పొరేటర్లపై దాడులు చేసి తీర్మానం నెగ్గించుకున్నారని ఆరోపణ
- చంద్రబాబు, లోకేష్ పాలనను రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చేశారని విమర్శ
- బీసీ మహిళా మేయర్‌ను తొలగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆగ్రహం




- మిగతా 2లో

## మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా సునేత్ర పవార్ ప్రమాణ స్వీకారం

ముంబై: నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత, రాజ్యసభ ఎంపీ, దివంగత అజిత్ పవార్ సతీమణి సునేత్ర పవార్ మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గా శనివారం నాడు ప్రమాణస్వీకారం చేశారు. ముంబై లోని లోక్‌భవన్



- మిగతా 2లో

# ఐదేళ్ల పాటు కొందరు రాష్ట్రాన్ని పట్టి పీడించారు చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రాన్ని పట్టి పీడించారని ధ్వజమెత్తారు. అది మీ భూమి, మీ ఆస్తి దాని పై జగన్ ఫొటో ఎందుకు అని మండి పడ్డారు. ప్రజల ఆస్తుల మీద ఫొటోలు వేసుకున్నారని మండిపడ్డారు. దుర్మార్గం చేసింది చాలక తన పాలనే బెటర్ అంటూ ఇప్పుడు జగన్ మాట్లాడుతున్నారని సీఎం చంద్రబాబు ఎద్దేవా చేశారు. గెలాక్సీ గ్రానైట్ తో సర్వే రాళు వేశారని, దాని పై బొమ్మలు వేసుకున్నారని విమర్శించారు. రాళ్ల పై బొమ్మల కోసం రూ. 700 కోట్లు ఖర్చుపెట్టారని ఫైర్ అయ్యారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో నల్లచట్టం తెచ్చారని మండి పడ్డారు. భూ వివాదాలు వస్తే స్థానిక కోర్టులకు వెళ్లే అవకాశం లేకుండా చేశారని ఫైర్ అయ్యారు. ఇంత ఘోర మైన చట్టం చేసి తనదే చాలా గొప్ప చట్టం అంటూ బుకాయిస్తున్నారని దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వం చేపట్టిన నల్ల చట్టాన్ని తాము అధికారంలోకి రాగానే రద్దు చేశామని, గత ప్రభుత్వంలో జరిగిన సర్వే తప్పిదాలను సరి చేస్తున్నామని తెలిపారు. ట్యాంపర్ చేయలేని విధంగా ఆధునిక టెక్నాలజీ వినియోగించి, పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. దేశం లోని ఏ రాష్ట్రమూ ఇవ్వనంత స్థాయిలో పెన్షన్ల ద్వారా సంక్షేమం అందిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి నెలా రూ. 2,730 కోట్ల మేర పెన్షన్ల పంపిణీ జరుగుతోంది. పెన్షన్ల కోసం తమిళనాడులో రూ. 315 కోట్లు, కర్ణాటకలో రూ. 392 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఏపీలో పేదలకు ఏ స్థాయిలో పెన్షన్ అంద చేస్తున్నామో ప్రజలు ఆలోచించాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయి. ఎంత మంది పిల్లలున్నా తల్లికి వందనం ఇచ్చాం. దీపం-2.0 పథకం కింద గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. అన్ని రంగాల్లోనూ మహిళల భాగస్వామ్యం పెరగాలి. ఆడబిడ్డలకు సరైన ప్రాధాన్యం ఇచ్చింది తెలుగుదేశం పార్టీనే. ఆస్తిలో మహిళలకు ఎన్టీఆర్ సమాన హక్కు కల్పించారు. నేను 33 శాతం రిజర్వేషన్‌ను ఉద్యోగాలు, విద్యా రంగంలో అమలు చేశా' అని సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు. 33 శాతం చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు రాబోతున్నాయని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. భవిష్యత్తులో మహిళలు పెద్ద ఎత్తున ఎంపీ లు, ఎమ్మెల్యేలుగా అవుతారన్నారు. కుప్పం జలకళను సంతరించుకుందని, హంద్రీ - నీవాతో కాలువ ద్వారా కుప్పంలో అన్ని చెరువులూ కృష్ణా జలాలతో నిండాయన్నారు. హంద్రీ - నీవాతో అనంతపురానికి నీళ్లిచ్చాం, 10 లక్షల చెక్ డ్యాంలు నిర్మించాం, హంద్రీ - నీవా, గాలేరు - నగరితో సహా రాయలసీమ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం అని తెలిపారు. దేశంలో రాయలసీమ హార్టి కల్చర్ హబ్ గా మారింది, ప్రస్తుతం 20 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ సాగు ఉంది, దీన్ని రెట్టింపు చేసి 500 లక్షల మెట్రిక్ టన్నుల సాగు సాధిస్తాం అన్నారు.

# ఇ-సైకిళ్లను కుప్పంలో పంపిణీ చేసిన చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

ఒక్క ఛార్జింగ్ తో 40 కిలో మీటర్లు ప్రయాణిస్తాయని అధికారులు చెబుతున్నారు. అంతే కాకుండా 24 గంటల్లో 5,555 ఇ-సైకిళ్లను పంపిణీ చేసినందుకు గానూ చిత్తూరు జిల్లా గిన్నిస్ రికార్డు సాధించింది. సీఎం చంద్రబాబు చేతుల మీదుగా చిత్తూరు జిల్లా కలెక్టర్ గిన్నిస్ రికార్డు పత్రాన్ని అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కూటమి ప్రభుత్వం బంపర్ ఆఫర్ ఇచ్చింది. ఇ-సైకిళ్ల పై భారీ రాయితీ కల్పిస్తోంది. పర్యావరణ హితం కోసం ఈ ఇ- సైకిళ్లను పంపిణీ చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ మేరకు ఇప్పటికే ఈ-మోటోరాడ్స్ పరిశ్రమతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. కాగా, ఈ సైకిళ్లు ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 40 కిలో మీటర్ల దూరం ప్రయాణిస్తాయని అధికారులు తెలిపారు. అంతే కాకుండా ఈ సైకిళ్లను పంపిణీ చేయడంలో ఏపీ ప్రభుత్వం గిన్నిస్ రికార్డు సృష్టించింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా చిత్తూరు జిల్లా కలెక్టర్ గిన్నిస్ సర్టిఫికెట్ అందుకున్నారు.రూ. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గాన్ని పర్యావరణ హితంగా మార్చేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా ఇ- సైకిళ్లను అందించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో కుప్పం ప్రాంతంలో ఇ-సైకిళ్లను ప్రవేశపెట్టారు. వాస్తవానికి ఒక్కో సైకిల్ ధర రూ. 35 వేలుగా ఉంది. కానీ ప్రభుత్వం రూ. 10 వేల రాయితీ ఇస్తుండటంతో రూ. 25 వేలకే వీటిని సొంతం చేసుకోవచ్చు. ఇ- సైకిళ్ల పంపిణీలో గిన్నిస్ రికార్డు..కుప్పంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, లబ్ధిదారులకు ఇ- సైకిళ్లు పంపిణీ చేశారు. తూంసీ లోని ప్రజావేదిక వద్దకు దాదాపు 3 కిలో మీటర్ల ఇ-సైకిల్ పై ర్యాలీగా చేరుకున్నారు సీఎం చంద్రబాబు. కాగా, కుప్పంలో 24 గంటల వ్యవధిలో 5,555 ఇ- సైకిళ్ల పంపిణీ చేపట్టి చిత్తూరు జిల్లా గిన్నిస్ రికార్డు సాధించింది. దీంతో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా గిన్నిస్ రికార్డు పత్రాన్ని చిత్తూరు జిల్లా కలెక్టర్ అందుకున్నారు. కాగా, కుప్పంలోనే ఈ ఇ-సైకిళ్లను ఇ-మోటరాడ్ అనే సంస్థ అసెంబుల్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. కొత్త చరిత్రకు కుప్పం శ్రీకారం చుట్టిందని చెప్పారు. కుప్పంలో 5,555 ఇ-సైకిళ్లు పంపిణీ చేసి చరిత్ర సృష్టించామని తెలిపారు. అయితే గిన్నిస్ రికార్డు వచ్చిందని కాదని, వీటితో రాబోయే రోజుల్లో మరిన్ని ప్రయోజనాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ ఇ- సైకిళ్లకు ఇంటి పై ఉత్పత్తయ్యే విద్యుత్ తోనే ఛార్జింగ్ చేసుకోవచ్చని, ఈ సూపర్ సైకిల్ పైసా ఖర్చు లేకుండానే దూసుకెళ్తుందని చెప్పారు. ఎన్నికల్లో సైకిల్‌కు ఓటేశారని, అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించామని సీఎం చంద్రబాబు అన్నారు.

# అంబటి రాంబాబుకు జగన్ ఫోన్... పార్టీ మొత్తం అండగా ఉంటుందని భరోసా

-మొదటిపేజీ తరువాయి

జగన్ ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ ఘటనపై జగన్ స్పందిస్తూ.. రాష్ట్రం జంగిల్ రాజ్‌గా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆటవిక రాజ్యాన్ని నడుపుతున్నారని, ఆయన దుర్మార్గాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగానే వైసీపీ నేతలపై హత్యాయత్నాలు, దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.
రక్షణ కల్పించాల్సిన పోలీసులే ప్రేక్షకుల మాదిరిగా వ్యవహరించడం దారుణమని జగన్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో జరుగుతున్న ఈ అరాచక పాలనను ప్రజలంతా గమనిస్తున్నారని, దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోరని ఆయన హెచ్చరించారు. పార్టీ మొత్తం అండగా ఉంటుందని అంబటి రాంబాబుకు జగన్ భరోసా ఇచ్చారు.

**నిజాలు బయటకు వచ్చాయని తట్టుకోలేక హింసకు దిగుతారా?: జగన్**

ఇదే అంశంపై జగన్ సోషల్ మీడియాలోనూ ఘాటుగా స్పందించారు. "చంద్రబాబు గారూ.. మీ దుర్మార్గాలను ప్రశ్నిస్తే హత్యాయత్నాలు, దాడులు చేస్తారా? తిరుమల లడ్డూ ప్రసాదాన్ని అడ్డుపెట్టుకుని మీరు చేసిన కుట్ర విఫలం కావడంతో భంగపడి మావారిపై దాడులు చేస్తారా? ఇన్నాళ్లుగా భక్తుల మనోభావాలతో ఆడుకున్న మీరు, ఇప్పుడు ప్రశ్నిస్తున్నవారిని మీ గూండాలతో చంపాలని చూస్తారా? నిజాలు బయటకు వచ్చాయని తట్టుకోలేక హింసకు దిగుతారా?" అంటూ మండిపడ్డారు.
"మీ పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా కూలిపోయి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం "జంగిల్‌రాజ్"గా మారిపోయింది. చట్టం, న్యాయం అన్న పదాలకు అర్థం లేకుండా, ఆటవిక రాజ్యాన్ని మీరు సృష్టించారు. మా పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నపై మీ గూండాలు హత్యాయత్నం చేయడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈరోజు ఉదయం రాంబాబు అన్నపై టీడీపీ గూండాలు కర్రలు, రాడ్లతో దాడికి యత్నించినప్పటికీ, ఆయనకు తగిన రక్షణ కల్పించడంలో పోలీసులు ఘోరంగా విఫలమయ్యారు. చంద్రబాబుగారూ, మీ ఆదేశాలతోనే మీ టీడీపీ రౌడీలు రాంబాబు ఇంటిపైకి వెళ్లి హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ దుర్మార్గాన్ని అడ్డుకోవాల్సిన పోలీసులు, దాడులకు కాపలా కాసినట్టుగా ప్రవర్తించడం అత్యంత దారుణం" అని ధ్వజమెత్తారు.
"తిరుమల లడ్డూ ప్రసాదానికి వాడే నెయ్యిలో జంతు, పశు, పందికొవ్వు కలిసిందంటూ మీరు చేసిన భారీ కుట్ర, దేశంలోని ప్రతిష్ఠాత్మక చీణఐదీ, చీణ=× ల్యాబ్ లు ఇచ్చిన నివేదికలతో పూర్తిగా భగ్నమైంది. కోట్లాదిమంది భక్తుల మనోభావాలను గాయపరిచినందుకు క్షమాపణ చెప్పాల్సింది పోయి, తప్పులను దాచిపెట్టేందుకు దాడులు చేయిస్తున్నారు. ల్యాబ్ ల నివేదికలను అపహాస్యం చేస్తూ ఫ్లెక్సీలు కట్టించి, మా నాయకులు భూమన కరుణాకర్‌రెడ్డి, విడదల రజిని, బొల్లా బ్రహ్మనాయుడులపై దాడులు చేయించారు. ఇప్పుడు అంబటి రాంబాబును లక్ష్యంగా చేసుకోవడం మీ నియంత స్వభావానికి నిదర్శనం. ఒక కరడుగట్టిన గూండాగా మీరు తయారయ్యారు" అంటూ జగన్ తీవ్ర విమర్శలు చేశారు.
ఈ వ్యవహారంలో రాష్ట్ర గవర్నర్ తక్షణమే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నానని జగన్ తెలిపారు. దాడులను అడ్డుకోవడంలో విఫలమైన డీజీపీ, గుంటూరు డీఐజీ, ఎస్పీలపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వైసీపీ నాయకులకు తగిన భద్రత కల్పించాలని కేంద్ర హోంశాఖకు విజ్ఞప్తి చేస్తున్నానని, ఈ అంశంపై మా పార్టీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వానికి వినతిపత్రం అందిస్తారని జగన్ వెల్లడించారు.

# రష్యన్ అమ్మాయిలతో సంబంధం..

-మొదటిపేజీ తరువాయి

ముసురుకుంది. లైంగిక వేధింపుల కేసులో నిందితుడిగా ఉండి జైల్లో ఆత్మహత్య చేసుకున్న జెఫ్రీ ఎప్‌స్టీన్ దర్యాప్తు పత్రాలను అమెరికా న్యాయశాఖ తాజాగా విడుదల చేసింది. ఈ పత్రాల్లో బిల్ గేట్స్ పై అత్యంత వివాదాస్పద మైన, షాకింగ్ ఆరోపణలు వెలుగు లోకి వచ్చాయి. అమెరికా డిప్యూటీ అటార్నీ జనరల్ టాడ్ బ్లాంచ్ శుక్రవారం నాడు దాదాపు 30 లక్షల పేజీల పత్రాలు, 2,000 వీడియోలు, 1,80,000 చిత్రాలను బహిరంగ పరిచారు. జెఫ్రీ ఎప్‌స్టీన్ కేసులో పారదర్శకత కోసం ఈ కీలక ఫైల్స్‌ను విడుదల చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ పత్రాల్లో ప్రధానంగా బిల్ గేట్స్ కు సంబంధించిన కొన్ని ఈమెయిల్స్ చర్చనీయాంశంగా మారాయి. విడుదలైన డాక్యుమెంట్లలో ఎప్స్టీన్ రాసిన కొన్ని ఈమెయిల్ డ్రాఫ్ట్‌లు వైరల్ అవుతున్నాయి. వీటిలో బిల్ గేట్స్ పై సంచలన ఆరోపణలు ఉన్నాయి. ఆ పత్రాల ప్రకారం రష్యన్ అమ్మాయిలతో శారీరక సంబంధం పెట్టు కోవడం వల్ల బిల్ గేట్స్‌కు ఒక లైంగిక వ్యాధి సోకిందని, దానిని ఆయన తన భార్య మెలిండా గేట్స్ నుంచి దాచాలని ప్రయత్నించారని జెఫ్రీ ఎప్‌స్టీన్ పేర్కొన్నాడు. తన వ్యాధి మెలిండాకు వ్యాపించకుండా ఉండేందుకు లేదా ఆమెకు చికిత్స చేయడానికి, ఆమెకు తెలియకుండానే యాంటీబయాటిక్స్ ఇచ్చేలా ఏర్పాట్లు చేయమని బిల్‌గేట్స్ కోరినట్లు ఎప్‌స్టీన్ రాశాడు. గేట్స్ తన 'వ్యాధి' పరిణామాలను ఎదుర్కోవడానికి మందులు పొందడంలో తాను సహాయం చేశానని, అలాగే బ్రిడ్జ్ టోర్నమెంట్ల కోసం ఆయనకు 'అడ్డెరల్' వంటి మందులను సరఫరా చేయాలని తనను అడిగారని ఎప్‌స్టీన్ ఈమెయిల్స్‌లో ఆరోపించాడు. ఈ పత్రాలను చూస్తే.. ఎప్‌స్టీన్బిల్ గేట్స్ ను బ్లాక్ మెయిల్ చేయడానికి ప్రయత్నించినట్లు స్పష్టమవుతోంది. 2017 లో ఒక రష్యన్ బ్రిడ్జ్ ప్లేయర్ (మిలా ఆంటోనోవా)తో గేట్స్‌కు ఉన్న సంబంధాన్ని బయట పెడతానని ఎప్‌స్టీన్ బెదిరించినట్లు కూడా గతంలో వార్తలు వచ్చాయి. తన ఛారిటీ ఫండ్స్‌లో గేట్స్ పెట్టుబడి పెట్టలేదన్న కోపం తోనే ఎప్‌స్టీన్ ఈ పనులకు ఒడిగట్టినట్లు తెలుస్తోంది. ఈ ఆరోపణల పై బిల్ గేట్స్ ప్రతినిధి స్పందిస్తూ.. ఇవన్నీ అసంబద్ధ మైన, పూర్తిగా తప్పుడు ఆరోపణలు. ఎప్‌స్టీన్ తనతో సంబంధం కొనసాగించనందుకు కలిగిన అసహనంతో బిల్ గేట్స్ ప్రతిష్టను దెబ్బతీయడానికి చేసిన కుట్ర ఇది అని స్పష్టం చేశారు. గేట్స్ ఇప్పటికే ఎప్‌స్టీన్‌తో గతంలో స్నేహం చేయడం తన జీవితంలో చేసిన 'పెద్ద తప్పు' అని అంగీకరించారు. బిల్ గేట్స్, మెలిండా 2021 లో విడాకులు తీసుకున్నారు. అప్పట్లోనే మెలిండా మాట్లాడుతూ.. బిల్ గేట్స్‌కు ఇతర మహిళలతో ఉన్న సంబంధాలు, జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో ఆయన సాన్నిహిత్యం తమ విడాకులకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. తాజా ఫైల్స్ ఆ అనుమానాలను మరింత బలపరుస్తున్నాయి.

# పాకిస్థాన్‌లో అంతర్యుద్ధం

-మొదటిపేజీ తరువాయి

హేరాఫ్ రెండో దశలో భాగంగా ఏకకాలంలో 12 నగరాల పై దాడులు చేసింది. క్వెట్టా, గ్వాదర్, చమన్, మస్తుంగ్, నుష్కి వంటి ప్రధాన నగరాల్లోని పోలీస్ స్టేషన్లు, ప్రభుత్వ భవనాలే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. శనివారం ఉదయం 6 గంటల సమయంలో క్వెట్టా లోని సరియాబ్ రోడ్డులో పోలీస్ వాహనం పై బాంబు దాడి, కాల్పులతో ఈ హింస ప్రారంభమైంది. మస్తుంగ్‌లో పోలీస్ స్టేషన్‌ను తిరుగుబాటుదారులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. అక్కడ ఉన్న 30 మందికి పైగా ఖైదీలు తప్పించుకున్నట్లు సమాచారం. నుష్కిలోని సీటీడీ కార్యాలయం పై జరిగిన దాడిలో 8 మంది భద్రతా సిబ్బంది మరణించారు. బలోచ్ లిబరేషన్ ఆర్మీ కమాండర్-ఇన్-చీఫ్ బషీర్ జెబ్ బలోచ్ ఒక వీడియో సందేశాన్ని విడుదల చేస్తూ, బలోచ్ ప్రజలందరూ ఈ తిరుగుబాటులో చేరాలని పిలుపునిచ్చారు. చరిత్ర రాయాలంటే ప్రాణాలు ఇవ్వాలి లేదా తీసుకోవాలి అంటూ ఆయన వ్యాఖ్యానించారు. పాక్ సైన్యం ఎదురుకాల్పులు పాకిస్థాన్ అధికారిక వర్గాల ప్రకారం.. ఈ దాడుల్లో ఇప్పటివరకు 10 మంది భద్రతా సిబ్బంది మరణించగా ఎదురుకాల్పుల్లో సుమారు 37 మంది తిరుగుబాటుదారులు హతమయ్యారు. గడిచిన 48 గంటల్లో మొత్తం 70 మందికి పైగా తిరుగుబాటుదారులను చంపినట్లు సైన్యం ప్రకటించింది. బెలూచిస్థాన్ అంతటా మొబైల్ డేటా సేవలను నిలిపివేశారు. ఆసుపత్రుల్లో ఎమర్జెన్సీ ప్రకటించారు. బెలూచిస్థాన్ ను పాకిస్థాన్ నుంచి విడదీసి స్వతంత్ర దేశంగా మార్చాలని బలోచ్ లిబరేషన్ ఆర్మీ దశాబ్దాలుగా పోరాడుతోంది. తమ ప్రాంతం లోని సహజ వనరులను (ముఖ్యంగా చైనా సహకారంతో చేపట్టిన సీపెక్ ప్రాజెక్టుల ద్వారా) పాక్ ప్రభుత్వం దోచుకుంటోందని వారు ఆరోపిస్తున్నారు. పాకిస్థాన్, అమెరికా, బ్రిటన్ దేశాలు బలోచ్ లిబరేషన్ ఆర్మీని ఉగ్రవాద సంస్థగా ప్రకటించాయి. ప్రస్తుతం గ్వాదర్, క్వెట్టా వంటి నగరాల్లో 'క్లియరెన్స్ ఆపరేషన్' కొనసాగుతోంది. పాక్ సైన్యం అనేక పోస్టులను వదిలి వెనక్కి తగ్గుతున్నట్లు వస్తున్న వార్తలను ప్రభుత్వం ఖండించినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం ఉద్రిక్తంగానే ఉంది.

# మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా సునేత్ర పవార్ ప్రమాణ స్వీకారం

-మొదటిపేజీ తరువాయి

ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ఆమె చేత ప్రమాణస్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, మరో ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, మహాయుతి మంత్రులు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఎన్‌సీపీ (ఎస్‌పీ) నేతలు శరద్ పవార్, ఆ పార్టీ ఎంపీ సుప్రియా సూలే ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. సునేత్ర పవార్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో రాష్ట్రంలో ఆ పదవిని చేపట్టిన తొలి మహిళగా ఆమె గుర్తింపు పొందారు. అజిత్ పవార్ ఇటీవల విమాన ప్రమాదంలో మరణించడంతో ఆయన స్థానంలో డిప్యూటీ సీఎం పగ్గాలను సునేత్ర చేపట్టారు. దీనికి ముందు, శనివారం ఉదయం ఎన్‌సీపీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర పవార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లెజిస్లేటివ్ బిల్డింగ్‌లో జరిగిన సమావేశంలో సునేత్ర పేరును ఎమ్మెల్యే దిలీప్ వాల్సే పాటిల్ ప్రతిపాదించగా, ఎన్‌సీపీ మంత్రి ఛగన్ భుజ్‌బల్ బలపచారు. అనంతరం ఏకగ్రీవంగా పార్టీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర ఎన్నికయ్యారు. సునేత్ర పవార్ డిప్యూటీ సీఎం పదవితో చేపట్టంతో అజిత్ పవార్ చేపట్టిన శాఖలను కూడా ఆమెకు అప్పగించనున్నారని తెలుస్తోంది. అయితే అజిత్ పవార్ చేతిలోని ఆర్థిక శాఖను మాత్రం ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తన వద్దే ఉంచుకోనున్నారని, దీనికి బదులుగా మరో శాఖను ఆమెకు అప్పగిస్తారని తెలుస్తోంది. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సునేత్ర పవార్ కు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఈ బాధ్యతలు చేపట్టిన తొలి మహిళగా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, దివంగత అజిత్‌దాదా పవార్ కలలను సాకారం చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తారనే నమ్మకం తనకుందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు.

# వృద్ధి మంత్రం.. పొదుపు సూత్రం.. నేడు కేంద్ర బడ్జెట్

సాధించాల్సి ఉంది. ప్రభుత్వం ఇప్పటికే ఆర్థిక క్రమశిక్షణ మార్గంలో స్థిరంగా పయనిస్తోంది. కోవిడ్ సమయంలో 9.2 శాతంగా ఉన్న ద్రవ్యలోటును 2026 ఆర్థిక సంవత్సరానికి 4.4 శాతానికి తగ్గించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ మార్గం నుంచి ప్రభుత్వం పెద్దగా పక్కకు వెళ్లకపోవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు.
ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ఇది 15వ బడ్జెట్ కాగా, నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి రికార్డు సృష్టించనున్నారు. గత బడ్జెట్‌లో మధ్యతరగతి వినియోగాన్ని పెంచేందుకు పన్ను రాయితీలపై దృష్టి సారించగా, ఈసారి వినియోగాన్ని ప్రోత్సహించే విధానం పరిమితంగానే ఉంటుందని తెలుస్తోంది. వ్యూహాత్మకంగా ముఖ్యమైన రంగాల్లో మూలధన వ్యయాన్ని పెంచడంపైనే ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించవచ్చని మార్కెట్ వర్గాలు అంటున్నాయి. పెట్టుబడిదారులు ప్రభుత్వ రుణాల వివరాలు, ద్రవ్యలోటు లక్ష్యాలు, కొత్త అప్పుల ప్రణాళికలపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఇటీవల ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే 2025-26, వచ్చే ఆర్థిక సంవత్సరానికి (ఖీ27) వృద్ధి రేటు 6.8% నుంచి 7.2% మధ్య ఉండవచ్చని అంచనా వేసింది. ఇది ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 7.4% కంటే కొంచెం తక్కువ. బడ్జెట్ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, ఫిబ్రవరి 1 ఆదివారం అయినప్పటికీ స్టాక్ ఎక్స్ఛేంజీలలో పూర్తిస్థాయి ట్రేడింగ్ నిర్వహించాలని నిర్ణయించారు.

# విమానాల రాకపోకల పై భారత్ సంపూర్ణ ఆంక్షలు



బంగాళాఖాతంలో ఫిబ్రవరి 5, 6 తేదీలకు సంబంధించి భారత్ మరోసారి నోటమ్ (నోటీస్ టు ఎయిర్ మెన్)ను జారీ చేయడం దేశ రక్షణ రంగంలో సాగుతున్న లోతైన మార్పులను సూచిస్తోంది. ఈసారి ప్రత్యేకంగా గమనించాల్సిన అంశం నోటమ్ పరిధి విస్తరణ. గతంలో సుమారు 2,530 కిలో మీటర్ల వరకే పరిమిత మైన నో-ఫ్లై జోన్‌ను ఇప్పుడు 3,190 కిలో మీటర్ల వరకు పెంచడం, సాధారణ భద్రతా ప్రక్రియకన్నా ముందుకెళ్లిన వ్యూహాత్మక చర్యగా కనిపిస్తోంది. నిర్ణీత సమయంలో ఈ విస్తీర్ణంలో విమానాల రాకపోకల పై సంపూర్ణ ఆంక్షలు విధించడం, లోతైన రక్షణ ప్రయోగాలకు ప్రభుత్వం సిద్ధమవుతోందన్న సంకేతాన్ని ఇస్తోంది. ఇంత విస్తృత గగనతల నియంత్రణ సాధారణంగా చిన్న స్థాయి రాకెట్ ప్రయోగాల కోసం జారీ చేయబడదు. దీర్ఘ శ్రేణి, అధిక శక్తి గల క్షిపణి వ్యవస్థల పరీక్షల సమయంలో మాత్రమే ఇటువంటి పరిమితులు అవసరం అవుతాయి. అందుకే ఈ నోటమ్, భారత్ సుదూర వ్యూహాత్మక సామర్థ్యాలను పరీక్షించబోతున్నదన్న ఊహాగానాలకు ఆజ్యం పోస్తోంది. ముఖ్యంగా సముద్రం నుంచి ప్రయోగించే క్షిపణి లేదా బాలిస్టిక్ వ్యవస్థకు సంబంధించిన పరీక్ష జరిగే అవకాశం ఉందన్న అభిప్రాయాలు బలపడుతున్నాయి. ప్రభుత్వం ఇప్పటివరకు ఏ క్షిపణి వ్యవస్థను పరీక్షించనుందో, ఏ ప్రయోగ వేదికను వినియోగించనుందో స్పష్టంగా వెల్లడించలేదు. అయితే ఇదే తరహాలో గత డిసెంబర్‌లో బంగాళాఖాతం పై 3,240 కిలో మీటర్ల పరిధికి నోటమ్ జారీ కావడం, ఇటీవలి నెలల్లో భారత్ సుదూర పరీక్షలను క్రమబద్ధంగా కొనసాగిస్తున్నదని సూచిస్తోంది. ఈ విధమైన చర్యలు యాదృచ్ఛికంగా కాకుండా, దీర్ఘకాలిక వ్యూహాత్మక ప్రణాళికలో భాగంగా సాగుతున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. నోటమ్ అనేది కేవలం విమానయానానికి సంబంధించిన సాంకేతిక నోటీసు మాత్రమే కాదు. అది ఒక దేశం చేపట్టబోయే కీలక సైనిక కార్యకలాపాలకు ముందస్తు సంకేతం కూడా. క్షిపణి పరీక్షలు, సైనిక విన్యాసాలు వంటి సందర్భాల్లో గగనతలం, సముద్ర మార్గాల భద్రతను నిర్ధారించడం అంతర్జాతీయ బాధ్యత. అదే సమయంలో, ఈ నోటీసులు రక్షణ రంగంలో జరుగుతున్న పరిణామాలను ప్రపంచానికి మౌనంగా తెలియజేసే సాధనంగా కూడా మారుతున్నాయి. ఇటీవలి సంవత్సరాల్లో రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డిఆర్డిఓ) క్షిపణి సాంకేతికత పై పెట్టిన దృష్టి ఈ నేపథ్యంలో మరింత ప్రాధాన్యం సంతరించుకుంటోంది. బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణుల అభివృద్ధి, సముద్రాధారిత ప్రయోగ సామర్థ్యం, బహుస్థాయి నిరోధక శక్తి నిర్మాణం వంటి అంశాల్లో భారత్ గణనీయ మైన పురోగతి సాధించింది. ఈ పరిణామాలు దేశ రక్షణ సామర్థ్యాన్ని మాత్రమే కాదు, ప్రాంతీయ భద్రతలో భారత్ స్థానం ఎలా మారుతోందన్నదాన్నీ సూచిస్తున్నాయి. బంగాళాఖాతంలో ఈ తరహా ప్రయోగాలు భారత్ తన భద్రతను కాపాడుకోవడమే కాకుండా, ప్రాంతీయ వ్యూహాత్మక సమతుల్యతను నిలబెట్టే శక్తిగా ఎదుగుతున్నదన్న సందేశాన్ని కూడా ఇస్తున్నాయి. పెరుగుతున్న భౌగోళిక ఉద్రిక్తతల మధ్య, సుదూర వ్యూహాత్మక సామర్థ్యాల ప్రదర్శన దేశానికి ఒక నిరోధక బలంగా మారుతోంది. తాజా నోటమ్, ఆ దిశగా భారత్ వేసిన మరో కీలక అడుగుగా చూడాల్సి ఉంటుంది.

# చంద్రబాబు పై అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలు..




ఈ వయసులో తాను అలా మాట్లాడాల్సింది కాదు.
గుంటూరులో హై టెన్షన్, మాజీ మంత్రి అంబటి క్లారిటీ..

**గుంటూరు, పెన్ సత్తా, జనవరి 31:** ఏపీ సీఎం చంద్రబాబు పై, మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఈ వ్యాఖ్యలతో గుంటూరులో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. అంబటి రాంబాబు ఇంటి ముట్టడికి టీడీపీ కార్యకర్తలు యత్నించడం ఉద్రిక్తతకు దారి తీసింది. మరో వైపు తన పై వస్తున్న ఆరోపణల పై అంబటి రాంబాబు స్పందించారు. తాను చంద్రబాబును తిట్టలేదని, తనను అడ్డగించి, తిడుతున్నవారిని మాత్రమే తిట్టానని అన్నారు. మనిషిగా వాళ్లు తిడుతుంటే తానూ తిట్టానన్న అంబటి రాంబాబు. ఈ వయసులో తాను అలా మాట్లాడాల్సింది కాదని అన్నారు. వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు పై కేసు నమోదైంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ టీడీపీ నేతల ఫిర్యాదుతో గుంటూరు పోలీసులు కేసు నమోదు చేశారు. మరో వైపు అంబటి రాంబాబు ఇంటి ముట్టడికి టీడీపీ కార్యకర్తలు, తెలుగు మహిళలు యత్నించటంతో గుంటూరులో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వివాదం పై వైసీపీ పాప ప్రక్షాళన పేరుతో పూజల కార్యక్రమం చేపట్టింది. ఇందులో పాల్గొనేందుకు అంబటి రాంబాబు గోరంట్లకు బయల్దేరారు. ఈ క్రమం లోనే వైసీపీ, టీడీపీ శ్రేణులు ఎదురెదురు పడ్డాయి. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సమయంలో సహనం కోల్పోయిన అంబటి రాంబాబు సీఎం చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు (బూతులు) చేశారు. మరో వైపు చంద్రబాబు పై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యల పై టీడీపీ నేతలు మండి పడ్డారు. ఈ విషయం పై మంత్రి పార్థసారథి, సీనియర్ లీడర్ వర్ల రామయ్య స్పందించారు. చంద్రబాబును, ఆయన తండ్రిని ఉద్దేశించి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గమని మంత్రి కొలుసు పార్థసారథి మండి పడ్డారు. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానన్న మంత్రి, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరో వైపు సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునేలా అంబటి రాంబాబు వ్యాఖ్యలు ఉన్నాయని వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబటి రాంబాబు చరిత్రేంటో ప్రజలకు తెలుసన్న వర్ల రామయ్య, అంబటి రాంబాబు అసభ్య వ్యాఖ్యలు చంద్రబాబు నాయుడు ఔన్నత్యాన్ని ఏమాత్రం తగ్గించలేవని అన్నారు. అంబటికి సభ్యత, సంస్కారాలు లేవని ఆయన మాటల తోనే అర్థమైందన్నారు. మరో వైపు చంద్రబాబు పై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణల పై అంబటి రాంబాబు స్పందించారు. చంద్రబాబును తాను బూతులు తిట్టలేదని, తన కారు పై దాడి చేసి తనను తిడుతున్న టీడీపీ వాళ్లను తిట్టినట్లు అంబటి రాంబాబు అన్నారు. అయితే మధ్యలో చంద్రబాబు పేరు వచ్చిందన్నారు. తనను తిడుతున్నారనే ఆవేశంలో అలా మాట్లాడానన్న అంబటి రాంబాబు. ఈ వయసులో, ఈ హోదాలో అలా మాట్లాడి ఉండాల్సింది కాదని చెప్పు కొచ్చారు. తనను అరెస్ట్ చేయాలని చంద్రబాబు నుంచి పోలీసులకు ఆదేశాలు వచ్చాయని. అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదని అంబటి రాంబాబు అన్నారు. చంద్రబాబుకు, నారా లోకేష్ కు, రెడ్ బుక్ కు తన కుక్క కూడా భయపడదంటూ అంబటి రాంబాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# నేను అలా మాట్లాడకుండా ఉండాల్సింది అంబటి రాంబాబు

గుంటూరు, పెన్ సత్తా, జనవరి 31: ఇంత పెద్ద వయస్సులో తాను అలా మాట్లాడటం తప్పేనని, టీడీపీ కార్యకర్తల్ని తిట్టి ఉండాల్సింది కాదని వైసీపీ నేత అంబటి రాంబాబు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత అంబటిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో తన పై వ్యక్తమవుతున్న విమర్శల పై తాజాగా అంబటి స్పందించారు. తాను అలా మాట్లాడకుండా ఉండాల్సిందని అంబటి వ్యాఖ్యానించారు. నేను చంద్రబాబు ను బూతులు తిట్టలేదు. చంద్రబాబును తిట్టాల్సిన అవసరం లేదు. రాజకీయ విమర్శ చేస్తాను. కార్యకర్తలను మాత్రం తిట్టకుండా ఉండాల్సింది. నన్ను చంపే ప్రయత్నం చేశారు. కర్రలు పట్టుకొని తిరిగిన వాళ్లను, నన్ను తిట్టే వాళ్ళని పోలీసులు ఆపగలిగారా, అరెస్టు చేస్తామని బెదిరిస్తే భయపడే ప్రసక్తే లేదు. అరెస్టుకు సిద్ధంగా ఉన్నాను. వాళ్ళు నన్ను తిట్టారు. నేను వాళ్లను తిట్టాను అని అంబటి పేర్కొన్నారు. బూతులు మాట్లాడానన్న మనో వేదన నాలో ఉంది. అరెస్టుకు భయపడి నేను ఇలా మాట్లాడటం లేదు. ముందస్తు బెయిల్ కూడా తీసుకోను, చంద్రబాబు సంగతి తేలుస్తాను. లాయర్ గా ఉన్నాను, నాకు చట్టం తెలుసు నాకు. చంద్రబాబు, లోకేష్ అరెస్టు చేయమన్నారు పోలీసులు చేస్తున్నారు అని అంబటి వ్యాఖ్యానించారు.




# యువతను ఉర్రూతలూగించిన మిరియాల రామ్ సాంగ్స్



**అనకాపల్లి, పెన్ సత్తా, జనవరి 31;** అనకాపల్లి ఉత్సవ్ లో భాగంగా ఎన్టీఆర్ స్టేడియంలో శనివారం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. స్థానిక కళాకారులు, చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మిరియాల రామ్ ఆద్వర్యంలో సాగిన కన్సర్ట్ విశేషంగా ఆకట్టుకుంది. ఆఖరి రోజు వేడుకలను వీక్షించేందుకు ప్రజలు పెద్దఎత్తున విచ్చేశారు. స్పీకర్ ఆయన్న పాత్రుడు, హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, అనకాపల్లి ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, సుందరపు విజయ్ కుమార్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, జివిఎంసి మేయర్ పీలా శ్రీనివాస్ రావు, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్లు పీలా గోవింద సత్యనారాయణ, ఎం సురేంద్ర, బత్తుల. తాతయ్య బాబు, మాజీ ఎమ్మెల్సీ నాగ జగదీష్, డి సిఎం ఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, దాడి రత్నాకర్, పెద్ద ఎత్తున ప్రేక్షకులు పాల్గొన్నారు.















## నిరుపేదల సంక్షేమానికి తొలి ప్రాధాన్యం.

- దేశానికే ఆదర్శంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ.
- పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.





**రావులపాలెం, పెన్ సత్తా, జనవరి 31**: భారతదేశంలో ఏ రాష్ట్రం లోనూ అమలుచేయని సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. పింఛన్ల పంపిణీ అందులో ఒక భాగమన్నారు. శనివారం రావులపాలెం మండలం కొమరాజులంక లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారికి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకంతో దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. ఆదివారం వస్తుంది అంటే ఒకరోజు ముందే పింఛన్లు అందించడం జరుగుతుందన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి లోనూ దూసుకు పోతున్నామన్నారు. కొత్తపేట నియోజకవర్గంలోనే 42,069 మందికి సామాజిక, ఆర్థిక భద్రత కోసం పింఛన్లు అందిస్తున్నామని ఆయన అన్నారు. మొత్తం నియోజకవర్గానికి సంబంధించి రూ.18 కోట్ల 30 లక్షల 30 వేల రూపాయలుపంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నా పేరు చెప్పి బెదిరింపులు, అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించను

- ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వార్నింగ్.





**అనంతపురం, పెన్ సత్తా, జనవరి 31:** అర్బన్ నియోజకవర్గ ప్రజలంతా నా వాళ్లే, ప్రత్యేకంగా నా అనుచరులుంటూ ఏవైనా చేస్తే సీరియస్ యాక్షన్ తప్పదు అని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వార్నింగ్ ఇచ్చారు. ఇక పై ఇలాంటి వాటిని ఉపేక్షించం, చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. శనివారం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.

ఇప్పటి వరకు 922 అర్జీలు రాగా..745 పరిష్కరించామన్న ఎమ్మెల్యే. మిగిలిన వాటిని కూడా నిర్ణీత గడువులోగానే పరిష్కరిస్తాం అన్నారు. గత నెల రోజులుగా ప్లాన్ ప్రకారం నాతో పాటు ప్రభుత్వం పై దుష్ప్రచారం సాగుతోందిని,

పాటలు, పాంప్లెట్లు, సోషల్ మీడియా ద్వారా విషం చిమ్ముతున్నారు అన్నారు. అనంతపురంలో ఏదో జరుగుతోందన్న భయాందోళనలు సృష్టిస్తున్నారు. ఇప్పటికే వీటి పై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసాం, ఇది ఎవరు చేయిస్తున్నారో మాకు తెలుసు, ఎంత పెద్ద నాయకు డైనా ఇక్కడ పార్టీ లైన్ ప్రకారం నడవాల్సిందే, అతిక్రమిస్తే అధిష్టానం ఖచ్చితంగా చర్యలు తీసుకుంటుందిని హెచ్చరించారు. మీడియా కూడా వాస్తవాలు తెలుసుకుని ప్రసారం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఎవరన్నా వారి అక్రమాలకు నా పేరు, నా బంధువుల పేర్లు వాడుకుంటే సీరియస్ యాక్షన్ ఉంటుంది, మా పార్టీ వారైనా, నా సన్నిహితులైనా సరే ఉపేక్షించేది ఉండదన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.

## బుచ్చిరాజుపేటలో 15 మంది బిజెపిలో చేరిక



**నక్కపల్లి, పెన్ సత్తా, జనవరి 31:**నక్కపల్లి మండలం బుచ్చిరాజు పేటలో 15 మంది బీజేపీ లో చేరారు. స్థానిక నేత ఎలమంచిలి రమణ ఆధ్వర్యంలో వీరంతా భారతీయ జనతా పార్టీలో చేరారు. బిజెపి సిద్ధాంతాలు నచ్చి బీజేపీ లో చేరడం జరిగిందని వారంతా తెలిపారు. పార్టీలో చేరిన వారందరూ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరావు ద్వారా బీజేపీ పార్టీ సభ్యత్వం తీసుకున్నారు.ఈ కార్యక్రమం లో నక్కపల్లి బిజెపి మండలం అధ్యక్షులు పోలినాటి నానాజీ, పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ శ్రీరంగం రమేష్, జిల్లా బీజేపీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బుద్దా నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# జగన్ హయాంలో అన్నీ కల్తీలే సవిత






- బడుగు, బలహీన వర్గాల మనోభావాలతో ఆడుకున్న జగన్ రెడ్డి.
- జగన్ పార్టీ కి ఎప్పుడో ప్రజలు పాడికట్టి శవయాత్ర చేశారు.
- పాదయాత్ర కాదు పొర్లు దండాలు పెట్టిన జగన్ అధికారం లోకి రాలేడు.
- పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత.

**గోరంట్ల, పెన్ సత్తా, జనవరి 31:** జగన్ హయాంలో అన్నీ కల్తీలే బలహీన వర్గాల మనోభావాలతో ఆడుకున్న వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని మంత్రి సవిత విమర్శించారు. శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్లలో నిర్వహించిన సామాజిక భద్రత పింఛన్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి గంధం చంద్రుడు, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు. గ్రామంలో 15 లక్షల రూపాయలతో సిసి రోడ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం 119 ఇంటి పట్టాలను పంపిణీ చేసి, ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేశారు. మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల మందికి రూ.2,717 కోట్లు, జిల్లా వ్యాప్తంగా 2,63,000 మందికి రూ.115 కోట్లు, నియోజకవర్గ వ్యాప్తంగా 40,000 మందికి రూ.17 కోట్లు, గోరంట్ల మండలంలో 11,000 మందికి రూ.4.29 కోట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వడిగేపల్లి పంచాయతీలో 462 మందికి సుమారు రూ.20 లక్షలు పింఛన్ల రూపంలో అందజేస్తున్నామని చెప్పారు. అదే విధంగా వడిగేపల్లి పంచాయతీ లో ఇప్పటికే రూ.50 లక్షలతో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు, రూ.43 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని, రూ.21 లక్షలతో సిరి కల్చర్, గోకులం షెడ్ల నిర్మాణం పూర్తయ్యిందని తెలిపారు. దీపం2 పథకం కింద 1,240 మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామని చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 529 మంది రైతుల ఖాతాల్లో దాదాపు రూ.27 లక్షలు జమ చేశామని, తల్లికి వందనం పథకం కింద పంచాయతీ లోని 268 మంది విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లో రూ.47 లక్షలు జమ చేశామని తెలిపారు. త్వరలో రూ.31 లక్షలతో గ్రామ ఆరోగ్య కేంద్రం నిర్మిస్తామని వెల్లడించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలతో జగన్ అలజడులు సృష్టిస్తున్నారని విమర్శించారు. ఆయన ఎన్ని ప్రయత్నాలు చేసినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధిలో దూసుకుపోతున్నారని అన్నారు. కల్తీ గురించి జగన్ మాట్లాడడం విడ్డూరమని, ఏ విషయంలో ఆయన కల్తీ చేయలేదో చెప్పాలని నిలదీశారు. జగన్ తన ఉనికి కోసం, చిల్లర రాజకీయాల కోసం కులాల మధ్య చిచ్చు పెట్టే శవ రాజకీయాలు చేస్తున్నారని మండి పడ్డారు. జగన్ పాదయాత్రకు వస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి పాలనాలో ప్రతి విషయం లోను కల్తీ జరిగిందని బడుగు బలహీన వర్గాల మనోభావాలు ఆడుకున్న వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి ని జగన్ రెడ్డి పాదయాత్ర కాదు, పొర్లు దండాలు పెట్టిన అధికారం లోకి రాలేరని మంత్రి సవిత విమర్శించారు. గత 19 నెలల్లో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ప్రజలకు స్పష్టంగా తెలుసని, చంద్రబాబు నాయుడు అపర భగీరథుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనందరావు మండల అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చదువే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు.

**విజయవాడ, పెన్ సత్తా, జనవరి 31**:విద్యార్థులు తమ చదువును నిర్లక్ష్యం చేయకుండా కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 27 వ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా యార్లగడ్డ హాజరయ్యారు. చదువులో ప్రతిభ కనబరిచిన వారికి, వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆయన బహుమతులు అందజేసి అభినందించారు. అనంతరం పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని స్వయంగా పరిశీలించి భోజన నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, ధనిక అనే తేడా లేకుండా విద్యార్థులు అందరూ సమానమే అని చాటిచెప్పడమే స్కూల్ యూనిఫాం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యమని, దీన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కూడా అమలు చేస్తున్నందుకు నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నేటికీ దేశం లోని ఎంతో మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ప్రభుత్వ పాఠశాలల నుంచే వస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఐటీ రంగం వృద్ధి చెందడం వల్ల మహిళలు ఎక్కువగా ఉద్యోగాలు సాధిస్తున్నారని, దీనివల్ల సమాజంలో వరకట్న వేధింపులు తగ్గుముఖం పట్టాయని ఆయన వివరించారు. ప్రస్తుతం వైద్య రంగంలో కూడా 70-80 శాతం మంది మహిళలే ఉంటున్నారని పేర్కొన్నారు. సమాజంలో గౌరవం పెరగాలంటే చదువు తప్ప మరే ఇతర అడ్డదారులు లేవని, సత్య నాదెళ్ల వంటి వారు కేవలం చదువు ద్వారానే ఆ స్థాయికి చేరుకున్నారని ఉదాహరణగా చెప్పారు. విప్రో, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థలు ఉన్నప్పటికీ, విండోస్ వంటి కొత్త ఆవిష్కరణల్లో మనం ఇంకా వెనుకబడి ఉన్నామని, పరిశోధనల పై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. యువతను ప్రోత్సహించే దిశగా స్టార్టప్స్‌కు ప్రోత్సాహం అందిస్తున్నందుకు ప్రధాని నరేంద్ర మోదీ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో




పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక కుటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గౌరీ పరమేశ్వరుల మహోత్సవం



**అనకాపల్లి, పెన్ సత్తా, జనవరి 31:** ఉత్తరాంధ్ర ప్రసిద్ధి చెందిన, 140 సంవత్సరాల చరిత్ర కలిగిన అనకాపల్లి గవరపాలెం గౌరీ పరమేశ్వరుల మహోత్సవం శనివారం అత్యంత ఘనంగా జరిగింది. ఉదయం స్థానిక గవరపాలెం లో గల గౌరి పరమేశ్వర ఆలయంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ దర్శనం చేసుకున్నారు. ఆలయ అధికారులు సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యన్నారాయణ, దాడి రత్నాకర్, ఇతర నాయకులు పాల్గొన్నారు. మహోత్సవం సందర్భంగా ఆలయ పూజారులుతెల్లవారు జామున అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి కుంకుమ పూజలు నిర్వహించారు. అమ్మవారికి నూకంబిక దేవస్థానం తరపున, పట్టు వస్త్రాలు, అమ్మవారికి సారె సమర్పించిన జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, కొణతాల రామకృష్ణ, విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు. ఈ సందర్భంగా అమ్మవారి రథోత్సవాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్



ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవిందు సత్యనారాయణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, టిడిపి రాష్ట్ర కార్యవర్యాహన కార్యదర్శి దాడి రత్నాకర్, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, డి.ఎస్.పి శ్రావణి, మాజీ ఎంపీ బీసెట్టి వెంకట సత్యవతి విష్ణుమూర్తి, వైసీపీ నాయకులు. మలసాల భరత్ కుమార్, బోడ్డేడ ప్రసాద్, మందపాటి జానకి రామరాజు. వీరిని ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష అప్పారావు నాయుడు ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాలను బహుకరించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే కళాకారుల ప్రదర్శించిన నేలవేషాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలోకార్యదర్శి కొణతాల శ్రీనువాసరావు, కోశాధికారి కొణతాల నూకమహాలక్ష్మి నాయుడు, కొణతాల మురళీకృష్ణ, పివి రమణ, దాడి కృష్ణ, కొణతాల కృష్ణంరాజు, కొణతాల వెంకట వరప్రసాద్, ఆలయ ప్రతినిధులు పెంటకోట వెంకట సత్యనారాయణ, మద్దాల శంకర్రావు, సూరిశెట్టి నర్సింగరావు పైసా, కోరుబిల్లి సత్యనారాయణ, పెంటకోట సన్యాశి నాయుడు మద్దాల ఓంశివ, పొలిమేర అచ్చియ్యనాయ్డు, మద్దాల చిరంజీవి, పొలిమేర రవి, ఎమ్.ఎల్వీ ప్రసాద్, పెంటకోట తౌడుబాబు, గండేపల్లి మురళి, కాండ్రేగుల విశ్వేశ్వర రావు, ఆడారి శోభన్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదివారం సెలవు కారణంగా ముందస్తు పెన్షన్ పంపిణీ





- లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి పెన్షన్లు అందజేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్.
- వైఎస్సార్సీపీ నేతల భాష తీరు మార్చుకోవాలి.
- అసెంబ్లీలో ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరతా.

**గన్నవరం, పెన్ సత్తా, జనవరి 31:** ఆదివారం సెలవు దినం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఒక రోజు ముందుగానే, అంటే జనవరి 31 వ తేదీనే రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ చేపట్టిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ తెలిపారు. విజయవాడ రూరల్ రామవరప్పాడు సాయి నగర్, పటేల్ నగర్ ప్రాంతాలలో ఎమ్మెల్యే యార్లగడ్డ అధికారులు, కూటమి నాయకులతో కలిసి స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో మొత్తం 40,659 మంది లబ్ధిదారులకు 17.37 కోట్ల రూపాయలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన వివరించారు. గత ప్రభుత్వం వాలంటీర్ల పేరుతో ఏటా వేల కోట్లు వృధా చేసిందని, అయితే వాలంటీర్లు లేకపోయినా ప్రభుత్వ యంత్రాంగం ద్వారా సమర్థవంతంగా పెన్షన్లు అందించవచ్చని గత 18 నెలలుగా నిరూపిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కుప్పకూలిన ఆర్థిక వ్యవస్థను, ధ్వంసమైన రోడ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 ఏళ్ల వయసులో కూడా అహర్నిశలు శ్రమిస్తూ బాగు చేస్తున్నారని కొనియాడారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా 'సూపర్ సిక్స్' పథకాలను అమలు చేస్తున్నామని, ఉద్యోగులకు ఒకటో తారీఖునే జీతాలు ఇస్తున్నామని యార్లగడ్డ చెప్పారు. తిరుమల లడ్డూ వివాదం పై వైఎస్సార్సీపీ నాయకుల తీరును ఆయన తప్పుపట్టారు. వైఎస్సార్సీపీ నాయకుల భాషా తీరు పై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్ మోహన్ రెడ్డి కూడా అసభ్యంగా మాట్లాడటం శోచనీయమని అన్నారు. గతంలో చంద్రబాబు ఇంటి పై జోగి రమేష్ దాడి చేసినప్పుడు కూడా జగన్ స్పందించలేదని గుర్తు చేశారు. గతంలో రాజీవ్ గాంధీ వంటి నాయకులను విమర్శించినప్పుడు కూడా 'గారు' అని గౌరవంగా సంబోధించే వారని గుర్తు చేశారు. వైసీపీ నేతలకు 'స్పోకెన్ తెలుగు' తరగతులు అవసరమని ఎద్దేవా చేశారు. భాషను, ప్రజలను అవమానించేలా మాట్లాడే నాయకులపై నియంత్రణ కోసం అసెంబ్లీలో ప్రత్యేక చట్టం తీసుకురావాలని ముఖ్యమంత్రిని కోరనున్నట్లు యార్లగడ్డ వెంకట్రావ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసి చైర్మన్ గూడవల్లి నరసింహారావు, విజయవాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, రామవరప్పాడు గ్రామ టిడిపి అధ్యక్షులు నబిగాని కొండయ్య, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పొదిలి దుర్గారావు, టిడిపి నాయకులు అద్దేపల్లి సాంబు, కొల్లా ఆనంద్, పట్టపు వెంకటేశ్వర రావు, బొప్పన హరికృష్ణ, బొమ్మసాని అరుణ, మున్నంగి సత్యనారాయణ, కొంగన రవి, బెజ్జవరపు సూర్యకుమారి, యర్రంశెట్టి రామాంజనేయులు, కాటూరు నాగమణి, తుపాకుల శివలీల, గండికోట సీతయ్య, జనసేన పార్టీ నాయకులు మేకల స్వాతి, అడ్డగిరి రామకృష్ణ, రత్నం నాగేశ్వరరావు, కోలా సతీష్, సామర్ల స్వామి, పైడిముక్కల పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ ని కలిసిన వియ్యపు చిన్నా




**ఉండవల్లి, పెన్ సత్తా, జనవరి 31:** ఐటీ, విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ స్వగృహంలో పరవాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్నా (మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు)లి మర్యాద పూర్వకంగా కలిసారు. పరవాడ మండల పార్టీ అధ్యక్షులుగా పార్టీ నీకు ఒక గొప్ప అవకాశం ఇచ్చింది, నీ కృషిని, నిబద్ధతను గుర్తించి
ఈ బాధ్యతను నీ భుజాల పై పెట్టింది, ఇది పదవి కాదు ఒక బాధ్యత అని లోకేష్ చిన్నాకి తెలిపినట్లు చిన్నా ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అంతే కాకుండా పార్టీ బలోపేతం చేయడం, ప్రజల సమస్యలకు స్వరం ఇవ్వడం, కార్యకర్తలకు అండగా నిలవడం నీ ముఖ్యమైన కర్తవ్యాలు అన్నారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, పార్టీ గౌరవాన్ని పెంచుతూ, ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించాలి. నీకు ఎప్పుడూ పార్టీ మన ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయి అని నారా లోకేష్ వియ్యపు చిన్నా కి భరోసా ఇవ్వడం జరిగింది. వియ్యపు చిన్నా మాట్లాడుతూ నన్ను గుర్తించి నా పైన ఇంతటి భాధ్యత నా భుజాలు పైన పెట్టినందుకు తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యలును, కార్యకర్తలు కు అండగా ఉంటాను అని తెలియు చేస్తూ, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరినీ కలుపుకుని వెళతాను అని తెలియ చేయడం జరిగింది.

# హాస్టల్ వార్డెన్ ను తొలగించాలని మంత్రి సవిత కిఏఐఎస్ఏ వినతి



**పెనుకొండ, పెన్ సత్తా, జనవరి 31:** బిసి ప్రభుత్వ బాలికల కళాశాల హాస్టల్ వార్డెన్ ఉషారాణి ని తొలగించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత కి వినతి పత్రం అందజేసిన ఏఐఎస్ఏ నాయకులు. ఈ సందర్భంగా పెనుకొండ డివిజన్ ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడం, నాణ్య మైన ఆహారం పెట్టమని విద్యార్థులు అడిగితే, వార్డెన్ బెదిరింపులు విద్యార్థినులను ఇంటికి పంపడం చేస్తున్నారు అని, వార్డెన్ ఉషారాణి అక్రమాల పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక పెనుకొండ లోని బాలికల కళాశాల లో వార్డెన్ ఉషా రాణి అందుబాటులో లేకపోవడం, విద్యార్థులకు ఇవ్వాల్సిన ఆహారంలో కోత విధించడం, వార్డెన్ ఉషారాణి విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా, దురుసుగా ప్రవర్తిస్తూ విద్యార్థినీలను మానసిక వేధింపులకు గురి చేస్తున్నారని వివరించారు. విద్యార్థులకు అందాల్సిన బియ్యాన్ని బయట అమ్ముకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. విద్యార్థినిలకు కనీసం హెల్త్ చెకప్ కూడా చేయని దుర్భర పరిస్థితి ఇక్కడ నెలకొంది. ఎవరైనా అధికారులు తనిఖీ వస్తే హెల్త్ చెకప్ జరిగిందని విద్యార్థులతో చెప్పిస్తున్నది. విద్యార్థినిలు తమకు ఇవ్వాల్సిన ఆహారం గురించి ప్రశ్నిస్తే, మీకు ఇష్టం వచ్చినవారికి చెప్పుకోండి, పై అధికారులు వస్తే నేను చెప్పినట్టు కాకుండా ఎక్కువ మాట్లాడితే హాస్టల్ సీటు తీసేస్తాను అంటూ బెదిరింపులకు పాల్పడుతోంది. భవిష్యత్తులో హాస్టల్ లో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉందని మూసివేసే ప్రమాదం ఉంది కాబట్టి తక్షణం చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. భోజనం బాగా లేదు అని ప్రశ్నించినందుకు ఆదివారం రోజున ఒక అమ్మాయిని ఇంటికి పంపింది. ఇంతకు ముందు హర్షిణి అనే అమ్మాయి నీ ఇంటికి పంపింది. గతంలో చాలా మంది విద్యార్థులను హాస్టల్ నుంచి బయటకు పంపింది. రోజురోజుకు హాస్టల్ లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయి హాస్టల్ మూత పడే అవకాశం ఎక్కువగా ఉంది. ఇలాంటి వార్డెన్ ని తొలగించాలని మంత్రి సవిత కి అన్ని విషయాలను చెప్పడం జరిగింది. ఉదయం పాలు ఇవ్వకపోవడం, నెలకు ఇవ్వాల్సిన కోడిగుడ్లు కేవలం రెండు లేదా మూడు సార్లు మాత్రమే ఇవ్వడం జరుగుతోంది. అరటి పండ్లను నెలకు ఒకేసారి తీసుకువచ్చి స్టోర్ రూమ్‌లో నిల్వ చేసి కుళ్లిపోయిన పండ్లను విద్యార్థినిలకు ఇవ్వడం జరుగుతోంది. విద్యార్థినులతో శనివారం రోజు బలవంతంగా కోడిగుడ్లు మేము తినము అని లెటర్లు రాపించుకొని సంతకాలు తీసుకున్నదని తెలిపారు. వార్డెన్ హాస్టల్ లో విద్యార్థినిలకు అందుబాటులో ఉండకుండా ధర్మవరం నుండి పెనుకొండకు వెళ్లి రావడం వల్ల విద్యార్థినిలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. 38 మంది విద్యార్థినిలకు కేవలం 1 కేజీ చికెన్ మాత్రమే తెచ్చి వంట చేయడం, కుళ్లిపోయిన కూరగాయలతో వంటలు చేయడం, బియ్యాన్ని బయటకు తరలిస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ విధంగా హాస్టల్ సరుకులను వార్డెన్ గారే స్వాహా చేస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
అందువల్ల, పై అంశాల పై తక్షణమే సమగ్ర విచారణ జరిపి, బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకొని, హాస్టల్ విద్యార్థినిలకు న్యాయం చేసి హాస్టల్ భవిష్యత్తును కాపాడాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ గా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పునీత్, గణేష్, సాయి కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న దొడ్డి









**మునగపాక, పెన్ సత్తా, జనవరి 31:** యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆదేశాలతో మునగపాక మండలం పాటిపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు టెక్కలి పరశురాం ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ చేసారు. శనివారం ఈ కార్యక్రమంలో వీరు కొత్త పెన్షన్ ముగ్గురికి, మిగిలిన పాత పెన్సిల్ అన్ని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆడారి గోవింద్, ఆడారి భాస్కరరావు, పల్లా సన్యాసిరావు, మొల్లేటి భోగేశ్వరరావ్, పాలిశెట్టి మూర్తి, ద్రాక్ష రామచంద్ర రావు, కోయిలాడ లక్ష్మణరావు, గొల్లవిల్లి త్రిమూర్తులు, స్కూల్ కమిటీ చైర్మన్, బి సెట్టి నాయుడు, గొల్లవిల్లి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తుగడల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్పీ

**అనకాపల్లి, పెన్ సత్తా, జనవరి 31:** సాంకేతికత పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరగాళ్లు కొత్త దారుల్లో ప్రజలను నిలువునా దోచుకుంటున్నారని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో ట్రాఫిక్ చలాన్ల పేరుతో జరుగుతున్న మోసాల పట్ల ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.

1. నకిలీ ట్రాఫిక్ చలాన్ల మోసం. మీ వాహనానికి పెండింగ్ చలాన్ ఉందని, వెంటనే ఈ లింక్ క్లిక్ చేసి చెల్లించకపోతే మీ డ్రైవింగ్ లైసెన్స్ రద్దవుతుందని నేరగాళ్లు మెసేజ్‌లు పంపిస్తున్నారు. అధికారిక చలాన్ మెసేజ్‌లు ఎప్పుడూ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ లను చూడాలన్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వాట్సాప్ నెంబర్: 95523 00009 లేదా ఫోన్ పే, పేటీఎం తదితర వాటి ద్వారా ట్రాఫిక్ చలాన్ లను చెల్లించవచ్చు. గుర్తు తెలియని లింక్‌లను క్లిక్ చేసి డబ్బులు చెల్లించకండి. అధికారిక 'ఏపీ ఈ-చలాన్' వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా మాత్రమే తనిఖీ చేసుకోండి అని తెలిపారు.

2. కొత్తగా వస్తున్న ఇతర సైబర్ ముప్పులు. పాత పద్ధతులే కాకుండా, ప్రస్తుతం నేరగాళ్లు వాడుతున్న సరికొత్త మార్గాలు

డిజిటల్ అరెస్ట్. మీరు డ్రగ్స్ లేదా మనీ లాండరింగ్ కేసులో ఇరుక్కున్నారని, సిబిఐ లేదా పోలీస్ అధికారులమని చెబుతూ వీడియో కాల్ చేస్తారు. గంటల తరబడి మిమ్మల్ని వీడియో కాల్‌లో ఉంచి భయపెట్టి లక్షలాది రూపాయలు వసూలు చేస్తారన్నారు. గుర్తుంచుకోండి, ఏ ప్రభుత్వ సంస్థ వీడియో కాల్‌లో అరెస్టులు చేయదు. స్క్రీన్ షేరింగ్ యాప్స్, కస్టమర్ కేర్ పేరుతో ఫోన్ చేసి 'ఎనీ డెస్క్ లేదా 'టీమ్ వ్యూవర్ వంటి యాప్స్ ఇన్‌స్టాల్ చేయమని అడుగుతారు. దీనివల్ల మీ ఫోన్ వారి ఆధీనంలోకి వెళ్లిపోతుంది. పెడ్ రివ్యూ స్కామ్స్: యూట్యూబ్ వీడియోలను లైక్ చేస్తే లేదా



గూగుల్ మ్యాప్స్‌లో రేటింగ్ ఇస్తే డబ్బులు ఇస్తామని ఆశ చూపి, మెల్లగా మిమ్మల్ని ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో పెద్ద మొత్తంలో మోసం చేస్తారు. లింక్‌ల పై క్లిక్ చేయకండి: ఫోన్ కి వచ్చే అనుమానాస్పద లింక్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దు.
బ్యాంకు అధికారులు లేదా ప్రభుత్వ అధికారులు ఎవరూ మీ ఓటిపిని అడగరని గుర్తించండి. వ్యక్తిగత సమాచారం: మీ ఆధార్, పాన్ కార్డ్ ఫోటోలను గుర్తుతెలియని వ్యక్తులకు పంపకండి. మీరు సైబర్ మోసానికి గురైనట్లయితే, మొదటి రెండు గంటలు (గోల్డెన్ హావర్ ) చాలా కీలకం. వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయండి లేదా షషష.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ లో ఫిర్యాదు నమోదు చేయండి అని ఎస్పీ తుహిన్ సిన్హా ఒక ప్రకటన ద్వారా ప్రజలకు తెలిపారు.

# సంబరాలు కాదు కాలుష్యం అరికట్టండి

- సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనిశెట్టి డిమాండ్.
- హిందూజా బొగ్గు లారీలను నిలుపుదల చేయాలి.



**పరవాడ, పెన్ సత్తా, జనవరి 31:** సంబరాలు కాదు, బొగ్గు,ఫార్మా కాలుష్యం అరికట్టండి అని సిఐటియు ఆధ్వర్యంలో లంకెలపాలెం జంక్షన్ లో శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనిశెట్టి. సత్యనారాయణ మాట్లాడుతూ హిందూజా బొగ్గు లారీలు ఈ మార్గం మీదగా ప్రయాణించడం వలన తీవ్రమైన బొగ్గు ఈ రోడ్ల పై పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, లారీలు నిండు ధూళి రోడ్ల పై వేసుకుంటూ లారీలు వెళుతున్నాయని దీనివలన పరవాడ ఎమ్మార్వో ఆఫీస్ జంక్షన్, సినిమా హాల్ జంక్షన్, సబ్ స్టేషన్, లంకెలపాలెం గ్రామం పూర్తిగా ధూళితో కప్పివేయపడుతుందని, ఈ గ్రామాల్లో ప్రజలు ఉండలేని పరిస్థితి ఏర్పడుతుందని గనిశెట్టి ఆవేదన వ్యక్తం చేశారు. అధిక లోడుతో ప్రయాణిస్తున్న లారీల పై ఆర్టీవో అధికారులు దాడులు చేసికేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మార్గంలో అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. హిందూజా కి రైల్వే ద్వారా బొగ్గు తరలించుకోవాలని డిమాండ్ చేశారు. మహారత్న పరిశ్రమగా ఉన్న ఎన్టిపిసి ప్రజల్ని ఈ రకంగా కాలుష్యానికి నెట్టు వేయడం అన్యాయం అన్నారు. వెంటనే బొగ్గు దూళి లారీల పై చర్యలు చేపట్టాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. ఫార్మా పరిశ్రమల నుండి గాడమైన వాయువుల విడుదలవుతున్నాయి. ఎన్టిపిసి కాలుష్యంతో మూల స్వయంవరం, సోనాయుడుపాలెం గ్రామాలు పూర్తిగా కాలుష్యం కోరల్లో చిక్కుకున్నయన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ మండలంలో కాలుష్యం అరికట్టడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల అనారోగ్యాలు జబ్బులతో అల్లాడుతున్నారని సంబరాలు చేసే పరిస్థితుల్లో ప్రజలు లేరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాంబాబు, రామ్మూర్తి, నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 5న వెంకన్న ఆలయంలో చాగంటి ప్రవచనాలు

స్థల పరిశీలన చేసిన హోం మంత్రి అనిత





**నక్కపల్లి, పెన్ సత్తా, జనవరి 31:** ప్రాచీన పుణ్యక్షేత్రం ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఫిబ్రవరి ఐదవ తేదీన జరిగే చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్థల పరిశీలన చేశారు. శనివారం ఆమె ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఫిబ్రవరి 5వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద జరిగే చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమం వేదిక కోసం పరిశీలన చేసారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ 4న కార్యక్రమం అనివార్య కారణాలవల్ల ఐదవ తేదీకి మార్చడం జరిగిందన్నారు. చాగంటి ప్రవచనాలు కార్యక్రమానికి స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్దఎత్తున ప్రజలు హాజరయ్యేలా చూడాలని దీనిపై విస్తృత ప్రచారం చేయాలని ఆలయ సిబ్బందికి, నాయకులకు సూచించారు. దీనిలో భాగంగా చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాల టీ షర్టులను ప్రదర్శించారు.అలాగే పిబ్రవరి 27న జరిగే శ్రీ వెంకటేశ్వర స్వామివారి వార్షిక కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు, ఏర్పాట్లు త్వరగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల టిడిపి అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు కురందాస్ నూకరాజు, పిఏసిఎస్ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, దార్ల కృష్ణ, వైబోయిన రమణ తదితరులు ఉన్నారు.ద

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో టీడీపీ నాయకులు





**బాపట్ల, పెన్ సత్తా, జనవరి 31 :**రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో బాపట్ల పట్టణం మరియు మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లను అందజేశారు.బాపట్ల పట్టణం 32,34 వార్డులలో రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ మందపాటి ఆంద్రేయ మరియు సచివాలయ సిబ్బంది లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు.బాపట్ల పట్టణం 33 వ వార్డులో టీడీపీ వార్డు ప్రెసిడెంట్ ఐనంపూడి షాలేం రాజు, ప్రధాన కార్యదర్శి నక్కల మురళి కృష్ణ, బాపట్ల పార్లమెంట్ కార్యదర్శి కూచిపూడి ఝాన్సీ రాణి, కార్యదర్శి తానికొండ ఇజ్రాయెల్ సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లను అందజేశారు.అదే విధంగా బాపట్ల మండలం కొండుభోట్లవారిపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ, సీనియర్ నాయకులు పల్లం జీవన్, 121 వ వార్డు బూత్ ఇంచార్జ్ మార్పు ప్రతాప్ సచివాలయ సిబ్బంది మరియమ్మ, హరిత, కూటమి నాయకులు కలిసి అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా పల్లం సరోజినీ మాట్లాడుతూ ఫిబ్రవరి 1 వ తేది ఆదివారం కావడంతో ఒక రోజు ముందే జనవరి 31 వ తేది న పింఛన్లను అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు.

# పెన్షన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి కలెక్టర్





**యలమంచిలి, పెన్ సత్తా, జనవరి 31**: యలమంచిలి మండలం, పురుషోత్తపురం గ్రామంలో శనివారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పాల్గొని నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి రాజనా మాణిక్యాల రావు కు వృద్ధాప్య పింఛను కింద 4000 వేల రూపాయలు, రాజనా వరలక్ష్మి కి దివ్యాంగుల పెన్షన్ కింద 6,000 వేల రూపాయలు, నక్క కాంతం కు వితంతు పెన్షన్ కింద 4,000 వేల రూపాయలు, లబ్ధిదారురాలకు కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక బద్రత పథకం కింద అందజేసిన పెన్షన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి నెలా ఒకటవ తేదీన నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందని, ఫిబ్రవరి 1 వ తేదీన ఆదివారం సెలవు దినం కావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక్కరోజు ముందుగానే జనవరి 31 శనివారం నాడు పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో సజావుగా పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరుగుతోందని తెలిపారు. పెన్షన్ల పంపిణీ పూర్తి స్థాయిలో చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 2,54,881 మంది లబ్ధిదారులకు 107.86 కోట్లు రూపాయలు పింఛన్ల రూపంలో అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి జిల్లా పరిశ్రమల శాఖ జి.ఎం. ప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్ట్ మేనేజర్ ( పించన్లు) రత్న ప్రభ, తహసిల్దార్ వరహాల రావు , ఎంపీడీఓ కొండలరావు,



ఎంపీపీ శేషగిరిరావు, గ్రామ సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా కూటమి ప్రభుత్వం








తిరుపతి లడ్డుపై విష ప్రచారం

ఉపమాక వెంకన్న ఆలయంలో వైసిపి సంప్రోక్షణ

వెంకటేశ్వర స్వామి ఆలయం మెట్లు కడిగి శుద్ధి చేసిన వైసిపి నాయకులు

**నక్కపల్లి, పెన్ సత్తా, జనవరి 31:** హిందువుల ఆరాధ్య దైవం కోట్లాదిమంది భక్తుల కొంగు బంగారం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని కూటమి నేతలు చేసిన నీచమైన విష ప్రచారంపై వైయస్సార్ సిపి నాయకులు ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుద్ధి చేసి సంప్రోక్షణ నిర్వహించారు. శనివారం వైయస్సార్సీపి పాయకరావుపేట నియోజకవర్గం సమన్వయకర్త కంబాల జోగులు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలో నాలుగు మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వైసిపి అభిమానులతో కలిసి ఉపమాక వెంకన్న ఆలయంలో కూటమి ప్రభుత్వం చేసిన పాపాలకు పరిహారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారంతా మాట్లాడుతూ తిరుపతి వెంకటేశ్వర స్వామి పవిత్ర లడ్డు ప్రసాదంలో ఎటువంటి జంతువుల కొవ్వు కలవలేదని కూటమి ప్రభుత్వం వారి అనుచర గళం చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమని కోర్టుకు సమర్పించిన చార్జీషీట్‌లో స్పష్టం చేయడం జరిగిందన్నారు. లడ్డు ప్రసాదం పై కోర్టులో నిజాలు తెలిసినప్పటికీ కూటమి ప్రభుత్వం చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఇంకా అసత్య ప్రచారాలతో భక్తుల మనోభావాలను గాయపరుస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హిందువులంతా కూటమి ప్రభుత్వం చేసిన నీచమైన విష ప్రసారాన్ని తిప్పి కొడుతున్నారన్నారు. దీనిలో భాగంగా వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ఆలయాలకు వెళ్దాం పాప ప్రక్షాళన చేద్దాం అనే నినాదంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వలో తప్పుడు ప్రసారం చేసిన వారంతా హిందువులకు క్షమాపణ చెప్పాలన్నారు. తిరుపతి వెంకటేశ్వర స్వామి పై తప్పుడు ప్రచారం చేసిన టిడిపి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నుండి వచ్చిన వైసిపి నాయకులు స్థానిక వైసీపీ కార్యాలయం నుండి ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు ర్యాలీగా తరలి వెళ్లారు. వీరంతా వెంకటేశ్వర స్వామి ఆలయం మెట్లను పసుపు నీళ్లతో కడిగి శుద్ధి చేశారు. అనంతరం స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా వైసిపి నాయకుల గోవింద నామాలతో మారు మ్రోగింది. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కనుల విందుగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం





**బాపట్ల, పెన్ సత్తా, జనవరి 31 :**శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా శనివారం శ్రీ శ్రీనివాస సేవా సమితి త్యాగరాయనగర్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం నిత్య కళ్యాణం మహోత్సవంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కనుల విందుగా సుమారు 40 మంది దంపతుల నేతృత్వంలో వైభవేత్వంగా కళ్యాణం,తలంబ్రాల సందడి,ఎదురుకోలా విశ్రాంతి సేవా, శాంతి హోమం జరిగింది.ఆదివారం సాయంత్రం 6 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత స్వామి గరుడోత్సవం జరుగుతుందని ఆలయ అర్చక స్వాములు రమేష్, శ్రీనివాస సేవా సమితి వారు తెలియజేశారు.

## ప్రజల నడకకు సౌకర్యం, భద్రత గా ఫుట్ పాత్ లు...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- వికలాంగులు, వృద్ధులు, చిన్న పిల్లలకు అనుకూలంగా రూపొందించాలి
- ఫుట్‌పాత్ లు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలి
- ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరిసర ప్రాంతం నుండి చేపట్టనున్న ఫుట్‌పాత్ గ్రానైట్ టైల్స్ ఏర్పాటు పనుల డిజైన్‌లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం పెన్ సత్తా, జనవరి 31;** : ఖమ్మం నగరంలో ఆధునిక మౌళిక వసతులతో పాటు ప్రజలకు నడకలో సౌకర్యం, ఆర్యోగం, భద్రత కల్పించే విధంగా ఫుట్ పాత్ ల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని శనివారం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీలు చేశారు. ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరిసర ప్రాంతం నుండి చేపట్టనున్న ఫుట్‌పాత్ పై వినూత్నంగా గ్రానైట్ రాళ్లతో ఏర్పాటు చేసే పనులను, టైల్స్ డిజైన్ అకృతులను కలెక్టర్ పరిశీలించారు. ఫుట్‌పాత్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు ఫుట్‌పాత్‌లు ప్రజలకు సౌకర్యవంతంగా, భద్రతతో ఉండేలా నిర్మించాలని, చిన్న పిల్లలు, వికలాంగులు, వృద్ధులు సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా నడిచే విధంగా పనులు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నగర అభివృద్ధి అనేది కేవలం రోడ్లు, భవనాల నిర్మాణంతోనే కాకుండా ప్రజల రోజువారీ జీవితాన్ని సులభతరం చేసే మౌళిక వసతులతో ముడిపడి ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఫుట్‌పాత్‌లు నడక ద్వారా ప్రజల భద్రతకు, ఆరోగ్యానికి అత్యంత కీలకమని అన్నారు.విద్యార్థులు, ప్రజలు నడుచుకుంటూ వెళ్లే పరిస్థితులు, పిల్లలు, వృద్ధులు, వికలాంగులు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫుట్‌పాత్‌లు అత్యంత నాణ్యతతో, సౌకర్యవంతంగా నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడా నాణ్యతలో రాజీ పడకుండా పనులు జరగాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.నగరంలో తొలిసారిగా వినూత్నంగా గ్రానైట్ రాళ్లతో ఫుట్‌పాత్‌లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. లైట్ గ్రే రంగులో గ్రానైట్ రాళ్లు ఉపయోగించడం వలన ఆకర్షణీయంగా ఉండటమే కాకుండా వర్షం, ఎండ వంటి వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా, దీర్ఘకాలికంగా నిలిచి ఉపయోగపడతాయని అన్నారు.దివ్యాంగులు, వృద్ధులు సులభంగా నడిచేలా స్లోప్‌లు, ఎడ్జ్‌లు సరిగ్గా రూపకల్పన చేయాలని, ప్రజలకు వెలుతురు వలన ఏలాంటి ఇబ్బందులు కలగకుండా, రాత్రి వేళ అసౌకర్యం లేకుండా లైటింగ్ పోల్స్ ఏర్పాటు చేయాలన్నారు. నగరం అంతా ఒకే విధమైన డిజైన్‌తో గ్రానైట్ ఫుట్‌పాత్‌లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నగరంలో ఫుట్‌పాత్‌ల అభివృద్ధి వల్ల ప్రజలు నడక వైపు మొగ్గు చూపుతారని, దీని ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని, వాహనాలపై ఆధారపడకుండా నడకకు అనుకూలమైన మౌళిక వసతులు కల్పించడం ద్వారా కాలుష్యం కూడా తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు. జరుగుతున్న నిర్మాణ అభివృద్ధి పనుల అమలులో ఎక్కడా నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా పూర్తి బాధ్యతతో పర్యవేక్షణ చేస్తూ పనులు పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఈ యాకుబ్ అలీ, ఖమ్మం గ్రానైట్ యాజమాన్యాలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ



**చేగుంట పెన్ సత్తా, జనవరి 31;** :రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా వెల్లడించిన ఎలక్షన్లో భాగంగా శనివారం నాడు కలెక్టరెట్ లో చేగుంట నుండి ఉపాధ్యాయులకు
శిక్షణ, మెదక్ కలెక్టరేట్ లో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో చేగుంట మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులు ట్రైని మాస్టర్స్ ఉపాధ్యాయులు వెంకట్ రామ్ రెడ్డి, జగన్ లాల్,రాజి రెడ్డి,క్రిష్ణ మూర్తి,పూర్ణ చందర్,రాజాచారీ, సలోమి, కృష్ణవేణి,మంజులత, పర్జన పర్జన, వాణి, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శక్తి ఆలయంలో కుంభాభిషేక మహోత్సవంలో భాగంగా 9వ రోజు.

**వలిగొండ మండలం పెన్ సత్తా, జనవరి 31;** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ శ్రీ హరిహర త్రిశక్తి క్షేత్రం 12 వ వార్షిక కుంభాభిషేక మహోత్సవాలలో భాగంగా 9వ రోజు శనివారం శనిత్రయోదశి పురస్సర సంపూర్ణ నవగ్రహ అభిషేకం, శని తైలాభిషేకం, సంపూర్ణ నవగ్రహ శాంతి హోమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. అమ్మవార్లకు హారతి అనంతరం దేవాలయ నిర్వహకులు భక్తులందరికీ అన్నసంతర్పణ చేశారు. సాయంత్రం 5.30 నిమిషాలకు నృత్యాంజలి కూచిపూడి నాట్యాలయము ( శ్రీమతి అడప భరణి) బృందంచే నృత్యసేవ.







# చిన్నారిని దత్తత తీసుకున్న కుటుంబం



**బాపట్ల, పెన్ సత్తా, జనవరి 31 :** బాపట్ల జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిశు గృహంలో ఆశ్రయం పొందుతున్న ఒక చిన్నారిని, కారా ( సీ ఏ ఆర్ ఏ ) నూతన మార్గదర్శకాల ప్రకారం ఢిల్లీకి చెందిన దత్తత తల్లిదండ్రులకు బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ చేతుల మీదుగా శనివారం దత్తత అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా నుంచి ఒక చిన్నారికి నూతన కుటుంబాన్ని కల్పించడం ఎంతో సంతోషకరమని తెలిపారు.పిల్లలు లేని దంపతులు మిషన్ వాత్సల్య పోర్టల్ లో నమోదు చేసుకుంటే, ప్రభుత్వం చట్టబద్ధమైన విధానంలో దత్తత ద్వారా పిల్లలను అందిస్తుందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ మరియు సాధికారిత అధికారిణి డి రాధా మాధవి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి పురుషోత్తమరావు,బాలల సంరక్షణ అధికారి కృష్ణ, రోజలిన్ శిశుగృహ మేనేజర్, దత్తత తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లమోతువారిపాలెంలో పింఛన్లు పంపిణీ చేసిన కలెక్టర్ వినోద్ కుమార్

**బాపట్ల, పెన్ సత్తా, జనవరి 31** :రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం, నల్లమోతువారిపాలెం గ్రామంలో బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ ప్రారంభించి అనంతరం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ పీ గ్లోరియా, ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు, తహసీల్దార్ శ్రీదేవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## బరితెగించి మాట్లాడేవాళ్లు భయపడేలా ట్రీట్ మెంట్..

అంబటికి సినిమా చూపిస్తాం పెమ్మసాని వార్నింగ్



**గుంటూరు, పెన్ సత్తా, జనవరి 31:** మాజీ మంత్రి అంబటి రాంబాబు కు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వార్నింగ్ ఇచ్చారు. ఇన్ని రోజులు అంబటి రాంబాబును భరించామని, ఇక సినిమా చూపిస్తామంటూ హెచ్చరించారు. బరి తెగించి మాట్లాడితే భయపడేలా చేస్తామంటూ పెమ్మసాని చంద్రశేఖర్ హెచ్చరించారు. మరో వైపు అంబటి వ్యాఖ్యలను హోం మంత్రి అనిత ఖండించారు. చంద్రబాబును అన్యాయంగా జైల్లో పెట్టినందుకే 11 సీట్లు వచ్చాయని, మళ్లీ ఇప్పుడు టచ్ చేస్తున్నారంటూ అనిత వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యలు ఏపీ రాజకీయాల్లో కాకరేపుతున్నాయి. సీఎం చంద్రబాబును ఉద్దేశించి అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ టీడీపీ శ్రేణులు భగ్గుమన్నాయి. గుంటూరు లోని అంబటి రాంబాబు ఇంటిని ముట్టడించాయి. ఈ క్రమం లోనే అంబటి రాంబాబు ఇంటి పై కొంత మంది దాడి కూడా చేశారు. అయితే తన వ్యాఖ్యలు చంద్రబాబును ఉద్దేశించి చేసినవి కావని తనను తిట్టినవారిని తిట్టే క్రమంలో కోపంలో అన్నానని అంబటి క్లారిటీ ఇచ్చారు. మధ్యలో చంద్రబాబు పేరు వచ్చిందని వివరణ ఇచ్చారు. అయితే చంద్రబాబు పై చేసిన వ్యాఖ్యలకు అంబటి రాంబాబు క్షమాపణ చెప్పి తీరాలని టీడీపీ నేతలు, కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. అంబటికి సినిమా చూపిస్తాం పెమ్మసాని.....ఈ క్రమం లోనే అంబటి రాంబాబు వ్యాఖ్యల పై కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబటి రాంబాబును ఇప్పటివరకు సహనంతో భరించామని, ఈ రోజు నుంచి అంబటి రాంబాబుకు నిజమైన సినిమా చూపిస్తామంటూ పెమ్మసాని చంద్రశేఖర్ వార్నింగ్ ఇచ్చారు. 24 గంటల్లో తమ రియాక్షన్ ఎలా ఉంటుందో తెలుస్తుందని హెచ్చరించారు. బరితెగించి మాట్లాడేవాళ్లు, భయపడేలా ట్రీట్‌మెంట్ ఉంటుందంటూ పెమ్మసాని చంద్రశేఖర్ కీలక వ్యాఖ్యలు చేశారు. చట్ట బద్ధంగా వెళ్తే ఏం జరుగుతుందో అంబటి రాంబాబుకు తెలుస్తుందని అన్నారు. మరో వైపు అంబటి రాంబాబు పై హోం మంత్రి అనిత ఫైర్ అయ్యారు. వైసీపీ నేతలు దిగజారి రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. గతంలో తాను అంబటి రాంబాబు గారు అని మాట్లాడేవ్యక్తినని.. గారు అనే పదానికి అర్హత లేని వ్యక్తి అంబటి రాంబాబు అంటూ వంగలపూడి అనిత మండి పడ్డారు. చంద్రబాబు పై మాట్లాడిన తీరు సరైంది కాదన్న అనిత. చంద్రబాబు గురించి అంబటి రాంబాబు అత్యంత నీచంగా మాట్లాడారని అన్నారు. విధ్వంసం సృష్టించే ప్రయత్నం జరుగతోందని, శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే సహించేది లేదన్నారు. అంబటి రాంబాబు లాంటి వారి గురించి మాట్లాడాలంటే సిగ్గు అనిపిస్తోందన్న హోం మంత్రి. వైసీపీ హయాంలో టీడీపీ నేత పట్టాభి ఓ పదం ఉపయోగిస్తే టీడీపీ పార్టీ ఆఫీస్ మీద దాడి చేశారన్నారు. చంద్రబాబు గురించి ఇష్టానుసారంగా మాట్లాడితే కచ్చితంగా చర్యలు ఉంటాయని, కేసు నమోదు చేస్తామని హోం మంత్రి అనిత వెల్లడించారు. చంద్రబాబును అంటే రాష్ట్రాన్ని అన్నట్లేనని అన్నారు. చంద్రబాబు ను అన్యాయంగా జైలులో పెట్టినందుకు వైసీపీ 151 నుంచి 11 సీట్లకు వచ్చిందని, మంచి వ్యక్తిని మళ్లీ టచ్ చేస్తున్నారంటూ హోం మంత్రి అనిత విమర్శించారు.

# యాప్ ద్వారానే యూరియా పంపిణీ.

వ్యవసాయ అధికారి హరిప్రసాద్

**చేగుంట పెన్ సత్తా, జనవరి 31;**
తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ సూచనల మేరకు రైతులు ఇకపై యూరియా ఎరువును నేరుగా దుకాణాలకు వెళ్లి కొనుగోలు చేయడం సాధ్యం కాదని యాప్ ద్వారానే బుకింగ్ చేసుకుని పొందాలని మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.యూరియా సరఫరా సక్రమంగా,పారదర్శకంగా ఉండేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన “ఫర్టిలైజర్ యాప్ ” ద్వారా ముందుగా బుకింగ్ చేసుకున్న రైతులకు మాత్రమే యూరియా అందించబడుతుందని తెలిపారు.ప్రతి రైతు తప్పనిసరిగా మొబైల్ ఫోన్ ద్వారా యాప్‌లో నమోదు చేసుకుని,అవసరమైన యూరియా పరిమాణాన్ని ముందుగా బుక్ చేసుకోవాలి.బుకింగ్ నిర్ధారణ తర్వాత మాత్రమే సంబంధిత ఎరువు దుకాణంలో యూరియా అందుబాటులో ఉంటుందని తెలిపారు. రైతులు పై సూచనలను గమనించి,ముందస్తుగా యూరియా బుకింగ్ చేసుకుని ఇబ్బందులు లేకుండా ఎరువును పొందాల్సిందిగా సూచించారు.



## విద్యార్థులకు అల్పాహారం కోసం వితరణ



**చింతకాని పెన్ సత్తా, జనవరి 31;** ప్రతినిధి.చింతకాని మండలం లచ్చగూడెం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల కోసం సాయంత్రం ప్రత్యేక తరగతుల సమయంలో వారికీ కావలసిన అల్పాహారం కొరకు లచ్చగూడెం గ్రామ సర్పంచ్ కొప్పుల రజిని దయా హృదయంతో స్పందించి 8000/- వేలు రూపాయలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ చదువుని ఇష్టంగా చదివి. పదవ తరగతిలో ఉత్తీర్ణ సాధించాలని గ్రామానికి పాఠశాలకి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో. పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ, గ్రామ సెక్రెటరీ నరేష్,పాఠశాల ఉపాధ్యాయులు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు , తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి వార్షికోత్సవ హోమాలు ప్రారంభం.



**వలిగొండ మండలం పెన్ సత్తా, జనవరి 31;**
. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ ఆరూరు గ్రామపంచాయతీ పరిధిలో అప్పరెడ్డిపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి వార్షికోత్సవం హోమా పూజలు జరిగినవి, ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల శ్రీనివాస్ తుమ్మలరవీందర్ రెడ్డి తుమ్మల కృపాకర్ రెడ్డి, తుమ్మల కరుణాకర్ రెడ్డి, , బండారు నరసింహారెడ్డి, వలిగొండ మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు చిలకమర్రి కనకాచారి, తుమ్మల నరసయ్య సేవాసమితి అధ్యక్షులు ఆవుల సత్యనారాయణ, కార్యదర్శి వెలిమినేటి సంతోష్ కుమార్, కొయ్యగూర మధు, పిసాటి వీరారెడ్డి ఆరూరు మాజీ సర్పంచులు జినుకల దానయ్య, పోలేపాక చెమ్మయ్య, సుక్క రామచంద్ర,మోదాల వెంకటేశం, కొడితాల లక్ష్మయ్య, మోదాల లింగయ్య , తదితరులు పాల్గొన్నారు, తేదీ, 1 - 2 - 2026 , ఆదివారం రోజున 12:00 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణోత్సవం జరుగును కావున భక్తులుప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరుచున్నాము,

## చివరి టీ20 మనదే... కివీస్ పోరాటం చాల్లేదు!

**ఐదో టీ20లో భారత్ ఘనవిజయం.. 4-1తో సిరీస్ కైవసం**

**కేవలం 42 బంతుల్లో సెంచరీ నమోదు చేసిన ఇషాన్ కిషన్**

**ఐదు వికెట్లు పడగొట్టి కివీస్ పతనాన్ని శాసించిన అర్షదీప్ సింగ్**

**80 పరుగులతో ఒంటరి పోరాటం చేసిన న్యూజిలాండ్ బ్యాటర్ ఫిన్ అలెన్**

**టీ20 ప్రపంచకప్‌కు ముందు టీమిండియాకు కీలక విజయం**



న్యూజిలాండ్‌తో జరిగిన ఐదో, చివరి టీ20లో టీమిండియా 46 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఇషాన్ కిషన్ (103) విధ్వంసక సెంచరీకి, అర్ష్‌దీప్ సింగ్ (5/51) ఐదు వికెట్ల ప్రదర్శన తోడవడంతో భారత్ అద్భుత విజయాన్ని అందుకుంది. ఈ గెలుపుతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 4-1 తేడాతో భారత్ కైవసం చేసుకుంది. భారత్ నిర్దేశించిన 272 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో, కివీస్ 19.4 ఓవర్లలో 225 పరుగులకు ఆలౌట్ అయింది. భారీ లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్‌కు ఫిన్ అలెన్ (38 బంతుల్లో 80) అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. దీంతో కివీస్ పవర్‌ప్లేలో వికెట్ నష్టానికి 79 పరుగులు చేసి భారత్‌పై తమ అత్యుత్తమ పవర్‌ప్లే స్కోరును నమోదు చేసింది. అయితే, దూకుడుగా ఆడుతున్న అలెన్‌ను అక్షర్ పటేల్ (3/33) పెవిలియన్ పంపడంతో మ్యాచ్ మలుపు తిరిగింది.తొలి స్పెల్‌లో భారీగా పరుగులు ఇచ్చినప్పటికీ, అర్షదీప్ సింగ్ తన రెండో స్పెల్‌లో అద్భుతంగా రాణించాడు. కీలకమైన రచిన్ రవీంద్ర (30) వికెట్‌తో పాటు మరో నాలుగు వికెట్లు తీసి కివీస్ పతనాన్ని శాసించాడు. దీంతో న్యూజిలాండ్ 19.4 ఓవర్లలో 225 పరుగులకు ఆలౌట్ అయింది. టీ20 ప్రపంచకప్‌కు వారం ముందు ఈ సిరీస్ విజయం భారత జట్టు ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచనుంది. అంతకుముందు, టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 271 పరుగుల భారీ స్కోరు చేసింది. ఓపెనర్ ఇషాన్ కిషన్ కేవలం 42 బంతుల్లోనే తన తొలి టీ20 అంతర్జాతీయ శతకాన్ని నమోదు చేశాడు. అతనికి కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (63) చక్కటి సహకారం అందించాడు. చివర్లో హార్దిక్ పాండ్యా (17 బంతుల్లో 42) మెరుపు ఇన్నింగ్స్‌తో భారత్ స్కోరును అమాంతం పెంచాడు. ఇది టీ20 ఫార్మాట్‌లో భారత్‌కు మూడో అత్యధిక స్కోరు కావడం విశేషం.

# ఛాంప్ రిబకినా

**ఆస్ట్రేలియన్ ఓపెన్ కైవసం**

**ఫైనల్లో సబలెంకాపై విజయం**



**మెల్‌బోర్న్ :** ఎలెనా రిబకినా (కజకిస్థాన్) ఎట్టకేలకు తన రెండో గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను గెలుచుకుంది. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఆమె విజేతగా నిలిచింది. శనివారం ఆసక్తికరంగా సాగిన ఫైనల్లో అయిదో సీడ్ రిబకినా 6-4, 4-6, 6-4తో టాప్ సీడ్ అరీనా సబలెంకా (బెలారస్)పై విజయం సాధించింది. రిబకినా 2022 (వింబుల్డన్)లో తన తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను గెలుచుకుంది. సబలెంకా తన చివరి నాలుగు గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్‌లో మూడు ఓడిపోవడం గమనార్హం. తుది పోరులో రిబకినా ఒత్తిడిని తట్టుకుని నిలిచింది. మ్యాచ్‌లో ఆమె 6 ఏస్‌లు, 28 విన్నర్లు కొట్టింది. మూడుసార్లు ప్రత్యర్థి సర్వీసును బ్రేక్ చేసింది. సబలెంకా 26 అనవసర తప్పిదాలతో దెబ్బతింది.

హోరాహోరీగా..: మెల్‌బోర్న్ పార్క్‌లో 2023 ఫైనల్లో రిబకినాను ఓడించిన సబలెంకా..ఈసారి కూడా ఫేవరెట్‌గా బరిలోకి దిగింది. కానీ ఫైనల్ చేరే క్రమంలో ప్రపంచ నంబర్ 2 స్వైటెక్, ఆరో సీడ్ జెస్సికా పెగులాను ఓడించిన రిబకినా.. చాలా ఆత్మవిశ్వాసంతో కనిపించింది. బలంగా పోరును ఆరంభించింది. ప్రత్యర్థి పవర్ హిట్టింగ్‌ను సమర్థంగా ఎదుర్కొంది. రిబకినా తొలి సెట్ తొలి గేమ్‌లోనే సబలెంకా సర్వీసును బ్రేక్ చేసింది. ఆ తర్వాత సర్వీసు నిలబెట్టుకుంటూ సాగింది. తన తొలి మూడు సర్వీసుల్లో ఆమె మూడు పాయింట్లు మాత్రమే కోల్పోయింది. ఆ తర్వాత సబలెంకాకు రెండు బ్రేక్ పాయింట్లు లభించినా సద్వినియోగం చేసుకోలేకపోయింది. కడవరకూ ఆధిక్యాన్ని నిలబెట్టుకున్న రిబకినా.. సెట్‌ను చేజిక్కించుకుంది. రెండో సెట్ ఆరంభంలో సబలెంకా ఒత్తిడి పెంచినా.. రిబకినా తట్టుకుంది. ఇద్దరూ సర్వీసులు నిలబెట్టుకుంటూ సాగడంతో 4-4తో సమంగా నిలిచారు. తొమ్మిదో గేమ్‌లో విజయవంతంగా సర్వీసు చేసిన సబలెంకా 5-4లోకి వెళ్లింది. కీలకమైన పదో గేమ్‌లో రిబకినా తడబడింది. మూడు బ్రేక్ పాయింట్లు సంపాదించిన సబలెంకా.. అలవోకగా గేమ్‌ను గెలిచి, 6-4తో సెట్‌ను సొంతం చేసుకుంది. అదే జోరులో మూడో సెట్లోనూ ఆమె 3-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. రిబకినా బలహీన సర్వీసులను సొమ్ము చేసుకున్న సబలెంకా.. రెండో గేమ్‌లో బ్రేక్ సాధించింది. ఆమెకు మార్గం సుగమమైనట్లేనని అనిపించింది. కానీ 0-3తో వెనుకబడ్డ రిబకినా గట్టిగా పోరాడి నిలిచింది. వరుసగా రెండు బ్రేక్‌లు సాధించి 5-3తో ఆధిక్యంలోకి వెళ్లింది. తర్వాతి గేమ్‌లో సబలెంకా విజయవంతంగా సర్వ్ చేసినా.. పదో గేమ్‌లో రిబకినాను అడ్డుకోలేకపోయింది. రెండు భారీ సర్వీసులతో రిబకినా మ్యాచ్‌ను ముగించింది.

**సబలెంకా**

మెర్టెన్స్, జాంగ్ జోడీకి డబుల్స్ టైటిల్: మహిళల డబుల్స్‌లో మెర్టెన్స్ (జర్మనీ), జాంగ్ (చైనా) జంట విజేతగా నిలిచింది. ఫైనల్లో ఈ ద్వయం 7-6 (7-4), 6-4తో అనా డానిలినా (కజకిస్థాన్), అలెగ్జాండ్రా కుర్నిక్ (సెర్బియా) జోడీని ఓడించింది. క్రిస్టియన్ హారిసన్ (అమెరికా), నీల్ స్కుప్‌స్కి (బ్రిటన్) ద్వయం పురుషుల డబుల్స్ టైటిల్‌ను చేజిక్కించుకుంది. ఫైనల్లో ఈ జంట 7-6 (7-4), 6-4తో ఆస్ట్రేలియాకు చెందిన కుబ్లెర్, పోల్మాన్స్‌లపై గెలిచింది.

# కింగ్100లో కూలీ లుక్ లో నాగ్



అక్కినేని నాగేశ్వరరావు కొడుకుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన నాగార్జున ఆ తర్వాత తనదైన స్టైల్ లో ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ వస్తున్నారు. రొమాంటిక్ హీరోగా, ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా, యాక్షన్, మాస్, భక్తిరస చిత్రాలు మాత్రమే కాకుండా అన్ని రకాల జానర్లలోనూ నాగ్ తనదైన ముద్ర వేసి స్టార్ హీరోగా ఎదిగారు. అలాంటి నాగ్ ఇప్పుడు తన కెరీర్లో మైల్ స్టోన్ ఫిల్మ్ అయిన 100వ సినిమాతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే.

**100వ సినిమా కోసం నాగ్ స్పెషల్ కేర్**

వాస్తవానికి నా సామిరంగ సినిమా తర్వాత నాగ్ వెంటనే తన 100వ సినిమాను చేయాల్సింది కానీ 100వ ప్రాజెక్టు కాబట్టి కాస్త జాగ్రత్త తీసుకునే నేపథ్యంలో కాస్త ఆలస్యమైంది. అందుకని నాగ్ ఈ గ్యాప్ లో ఖాళీగా లేరు. ఈ గ్యాప్ లో నాగ్ వేరే హీరోల సినిమాల్లో కీలక పాత్ర చేయడం, విలన్ గా కనిపించడం, బిగ్ బాస్ లాంటివి చేస్తూ ఆడియన్స్ కు అందుబాటులోనే ఉన్నారు.

**కుబేర, కూలీ తో ఆకట్టుకున్న నాగ్**

రీసెంట్ గా కుబేర, కూలీ సినిమాల్లో నటించి తన యాక్టింగ్ తో అందరినీ మెప్పించిన నాగ్, తన 100వ సినిమా విషయంలో చాలా ప్లాన్డ్ గా ఉన్నారు. ఈ మైల్ స్టోన్ ఫిల్మ్ కు కోలీవుడ్ డైరెక్టర్ రా కార్తీక్ దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, ఈ మూవీ షూటింగ్ పై ఓ అప్డేట్ తెలుస్తోంది.

**కేరళలో కింగ్100**

కింగ్100 వర్కింగ్ టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ మూవీ నెక్ట్స్ షెడ్యూల్ కేరళలో ఉంటుందని సమాచారం. రీసెంట్ గా వచ్చిన కూలీ సినిమాలో నాగ్ ఎలాంటి హెయిర్ స్టైల్ తో అయితే కనిపించారో ఇప్పుడీ సినిమాలో కూడా అదే హెయిర్ స్టైల్ తో కనిపించనున్నారని తెలుస్తోంది. కాగా ఈ మూవీకి లాటరీ కింగ్ అనే టైటిల్ ను పరిశీలిస్తున్నారట. మరి ఈ సినిమా ఏ జానర్ లో రానుంది? మిగిలిన విషయాలు త్వరలోనే వెల్లడి కానున్నాయి.



ఆంచల్ ముంజాల్ హాయిగా గళ్ల చొక్కా దుస్తులలో సంవత్సరాంతపు చలిని ఆస్వాదిస్తోంది

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com